నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 7 జులై 2024 | పేజీలు 9

## తహసీల్దార్ కార్యాలయం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై ఆరా తీసి పరిష్కారం అర్థవంతంగా నాణ్యతగా ఉండాలని అధికారులకు దిశా నిర్దేశం చేసి ఫిర్యాదుదారునితో మాట్లాడి వివరాలు తెలు సుకున్న కలెక్టర్ తిరుపతి కలెక్టరేట్‌లోని రెవెన్యూ పరిపాలన యంత్రాంగంలోని పలు సెక్షన్లను, తిరుపతి అర్బన్ తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఆకస్మిక తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. శనివారం మధ్యాహ్నం ముందుగా స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ పరిపాలన యంత్రాంగంలోని పలు సెక్షన్లను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం తిరుపతి అర్బన్ తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం మ్యుటేషన్లకు సంబంధించిన పెండింగ్ అంశాలపై ఆరా తీశారు. అనంతరం ప్రజాసమస్యల పరిష్కార వేదిక సంబంధించిన ఫిర్యాదులలోని ఒక ఫిర్యాదు దారునితో నేరుగా ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను బాధ్యతగా వారి సంతృప్త స్థాయిలో పరిష్కరించేలా అంకిత భావంతో అందరూ పని చేయాలని సూచించారు. అనంతరం కార్యాలయం బయట ఉన్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు.



## సి.మల్లవరంలో ఆర్ఓ ప్లాంట్ వద్ద
# లోపించిన పారిశుధ్యం

**ఆర్ఓ ప్లాంట్ సమీపంలోని మురికి నీటి గుంట**

**ఆర్ఓ ప్లాంటును శుభ్రం చేయని అధికారులు**

**ప్రబలుతున్న డయేరియా విషజ్వరాలు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం అందరికీ పరిశుద్ధ నీటిని అందించాలని ఉద్దేశంతో అడుగులు ముందుకేస్తోంది. అదేవిధంగా గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం పై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నూతన కలెక్టర్ ఆర్ వెంకటేశ్వర్ పారిశుధ్యం పై మొదటి రోజే తిరుపతి కార్పొరేషన్‌లో పర్యటించారు. రేణిగుంట గురుకుల పాఠశాలను సందర్శించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అక్కడ అధికారులను ఆదేశించారు. ఇంత జరుగుతా ఉన్న సి.వల్లవరంలో మాత్రం పారిశుద్ధ నీరు బుదులు ప్రజలకు రోగాలు అందించే మలిన నీరుని అందిస్తున్నారు. ఆర్వోప్లాంట్ సమీపంలో పూర్తిగా పారిశుధ్యం లోపించింది. మరుగునీటి గుంట ఆర్వో ప్లాంట్ సమీపంలో ఉంది. దుర్గంధమైన వాసన వెదజల్లుతుంది.

**ఆర్వో ప్లాంట్ వద్ద ఇలా ఉంటే... ఎలా...** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం సి.మల్లవరం గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ ఆధ్వర్యంలో కాలూరు గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఉంది. దాదాపు ఇక్కడ రోజుకు 1000క్యాన్ల నీటిని వినియోగదారులకు విక్రయిస్తారు. దాదాపు రోజుకు రూ.5వేలు వంతున ఆదాయం వస్తుంది. అయినప్పటికీ ఇక్కడ పారిశుధ్యం పడకేసింది. పట్టించుకునే నాధుడే లేడు. ఈ నీటిని తీసుకుని వెళ్లి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి అసలు తీరికే ఉండదు. ఎప్పుడు చూసినా బిజీ బిజీగా ఉంటారు. ఆర్వో ప్లాంట్‌ను పంచాయతీ కార్యదర్శి సందర్శించిన దాఖలాలు లేవు.

**లోపించిన పారిశుధ్యం....** సీమల్లవరం గ్రామపంచాయతీ పరిధిలో కాలూరు గ్రామంలో ఉన్న ఆర్వో ప్లాంట్ వద్ద పారిశుధ్యం పూర్తిగా స్పందించింది. పక్కనే మరుగు నీటి గుంట ఉంది. ఈ మరుగు నీటి గుంటను పంచాయతీ అధికారులు శుభ్రం చేసిన దాఖలాలు లేవు. వర్షాలు విపరీతంగా పడుతున్న దోమలు విజ్రింపిస్తున్నప్పటికీ పంచాయతీ అధికారులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడరు. ఆర్వో వాటర్ ప్లాంట్‌ను పంచాయితీ అధికారులు నిర్వహణ చేయకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో అక్కడ పారిశుధ్యం దారుణంగా తయారైంది. నివాసాల మధ్య వాటర్ ప్లాంట్ ఉన్నప్పటికీ దుర్గంధమైన వాసనతో అక్కడ ప్రజలు, పాఠశాల విద్యార్థులు గడుపుతున్నారు.

**వాటర్ ప్లాంట్‌ను శుభ్రం చేసిన దాఖలాలు లేవు...**

వాటర్ ప్లాంట్‌లో మంచి ఆదాయం వస్తున్నప్పటికీ ప్రైవేటు వ్యక్తులు ఆ వాటర్ ప్లాంట్‌ను శుభ్రం చేసిన దాఖలాలు కనబడలేదు. వాటర్ ప్లాంట్ వెనుక భాగంలో పరిశీలిస్తే అది బాగా తెలుస్తుంది. సంవత్సరాలకు కొలది శుభ్రం చేసినట్టుగా అక్కడ కనబడడం లేదు. వాట్ ట్యాంక్ పాచి పట్టిపోయింది. నీరు ఎక్కడ పడితే అక్కడ వృధాగా పోతున్నాయి. ఇదంతా పంచాయతీ కార్యదర్శికి తెలిసినప్పటికీ అతనికి వాటర్ ట్యాంక్ ను పరిశీలించే సమయం దొరకలేదు. గతంలో అధికార పార్టీ నాయకుల అండతో తిరుపతి రూరల్ మండలంలోని రెండు

మిగతా 2లో





## సిలికా మైన్ కోసం గ్రామీణులకు బెదిరింపులు!

**ప్రజల ఆందోళన**



**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వాలు మారుతున్నా నిరుపేదలపై అధికారుల జులుం... వ్యాపారుల దాష్టీకాలు తప్పడం లేదని వాపోతున్నారు. డివిజన్ పరిధిలోని చిల్లకూరు మండలం తీరప్రాంత గ్రామమైన మన్నేగుంట మజార చెరుకోపాళెం గ్రామంలో సిలికామైన్ కోసం పేదలను బెదిరింపులకు గురిచేస్తున్న వైనమిది. గత ప్రభుత్వం హయాం నుంచి సాగుతున్న ఈ తంతులో ప్రస్తుతం కూడ అధికారులు అదే విధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరుకోపాళెం గ్రామంలోని సర్వే నెంబరు 700లో దాదాపు ఆరు ఎకరాల భూమిని సిలికా మైన్ కోసం గత ప్రభుత్వ సమయంలోనే దరఖాస్తు చేసుకున్నట్లు తెల్సింది. అప్పట్లో ఈ భూమి సర్వేకు వెళ్లిన సమయంలో గ్రామస్తులు ఆందోళనతో వెనుదిరిగారు ఇలా గత ప్రభుత్వ సమయంలో ఇద్దరు తహసిల్దార్‌లు గ్రామంలో ఇళ్ల మధ్య ఉన్న ప్రభుత్వ స్థలానికి సిలికామైన్ కట్టబెట్టే ప్రయత్నం చేసి విఫలం అయ్యారు. అయితే ప్రస్తుతం తిరిగి అధికారులు ఆ భూమిలో మైన్‌ను కట్టబెట్టే ప్రయత్నాలు ముమ్మరం చేయడంపై ఆదంధలోన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు అధికారులు గ్రామంలో కొందరిని అడ్డుకునే కొందరిని బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇటీవల పలువురు గ్రామస్తులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి చట్ట ప్రకారం నడుచుకోవాలని వారికి అడ్డురావద్దని హెచ్చిరించినట్లు తెల్సింది. అయితే గ్రామస్తులు మాత్రం ఎన్నో సంవత్సరాలు ఆ భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామినితమకు అది పోతే మరో దారి లేదని ఆవేదన చెందుతున్నారు. దీనికితోడు నివాస ప్రాంతాలకు కేవలం 25 మీటర్ల దూరం మాత్రం ఉన్న భూమిలో సిలికామైన్‌కు

మిగతా 2లో

## ప్రైవేటు బస్సు బోల్తా

**ఇద్దరు మృతి... పలువురికి గాయాలు**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం కోగిలేరు గ్రామపంచాయతీ పరిధిలోని బసవరాజు కండ్రిగ గ్రామం వద్ద శనివారం తెల్లవారుజామున టూరిస్ట్ బస్సు బోల్తా పడిన సంఘటనలో ఇరువురు మృతిచెందగా పలువురికి గాయాలయ్యాయి. కర్ణాటక రాష్ట్రం, తుముకూరు జిల్లా, పావగడ తాలూకా నాగలమడికె హొబ్లి, బొమ్మగానహల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది అనంతపురం రఫిక్ అనే వ్యక్తికి చెందిన ఖాన్ ట్రావెల్స్ ఏపీ 39 టిడి1115 బస్సులో ఏజెంట్ బాబు ఆద్వర్యంలో సుమారు 14 పుణ్య క్షేత్రాలు దర్శించుటకుగాను శుక్రవారం రాత్రి సుమారు 10 గంటలకు బయలుదేరారు. ఈ క్రమంలో పెదపంజాణి మండలం బసవరాజు కండ్రిగ గ్రామం వద్ద శనివారం ఉదయం సుమారు 4 గంటల సమయంలో మదనపల్లి - పలమనేరు రోడ్డులోని బసవరాజకండ్రిగ సమీపంలో గల కోళ్లఫారం వద్ద పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని బస్సు బలంగా ఢీకొట్టడంతో సత్య సాయి జిల్లా,చిన్న గువ్వల పల్లి గ్రామానికి చెందిన రామాంజమ్మ, కర్ణాటక రాష్ట్రం తుముకూరు జిల్లా, మురాయని హల్లి గ్రామానికి చెందిన నరసింహారెడ్డి అనే ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. మిగతా బస్సులోని ప్రయాణికులు అందరూ గాయపడ్డారు. బస్సు బోల్తా పడిన విషయం తెలుసుకున్న స్థానికులు హుటాహుటిన గాయపడిన క్షతగాత్రులను ఆటోలలో, 108వాహనంలో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. బస్సు డ్రైవర్ అన్వర్ ఖాన్ బస్సును అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతోనే బస్సు బోల్తా పడిందని మృతి చెందిన నరసింహారెడ్డి కుమారుడు మల్లికార్జున రెడ్డి ఫిర్యాదు మేరకు పెద్దపంజాణి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







## ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సహకారంతో అందరికీ సమృద్ధి "నినాదంతో 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవం శనివారం జిల్లా సహకార బ్యాంక్ తిరుపతి శాఖ నందు ఆ శాఖ అధికారిని ఎస్.లక్ష్మీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సహకార జెండాను ఆవిష్కరించి, అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడారు. సహకార గళంగా భావించే "అంతర్జాతీయ సహకార కూటమి "పిలుపు మేరకు సహకార ఉద్యమ బలోపేతానికి ఈ దినోత్సవం ప్రపంచమంతా ప్రతి సంవత్సరము జూలై 6న జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న మద్దిపట్ల వెంకటరమణ మాట్లాడుతూ పెట్టుబడీ దారి, సామ్యవాద ఆర్థిక వ్యవస్థలు ప్రపంచంలో అనుకున్న లక్ష్యాలను చేర లేకపోయాయని అందువల్ల సహకార ఆర్థిక వ్యస్థతో సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంక్ ప్రత్యేక అధికారిని నారాయణమ్మ, సుధాకర్, బ్యాంక్ అధికారులు సహకార సిబ్బంది పాల్గొన్నారు.



## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్మ్ స్ట్రాంగ్ హత్య దుర్మార్గం

**కోట, మేజర్‌న్యూస్:** తమిళనాడు బహుజన సమాజ్ పార్టీ  రాష్ట్ర అధ్యక్షులు ఆర్మ్ స్ట్రాంగ్ అతికిరాతకంగా దుండగులు హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని బీఎస్పీ తిరుపతిజిల్లా ఇంచార్జ్ షోడవరం సుధాకర్ అన్నారు.  ఈ హత్యను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్  వ్యాప్తంగా బిఎస్పి శ్రేణులు నిరసనలు చేపట్టారు. ఇందులో భాగంగా తిరుపతిజిల్లా గూడూరు నియోజకవర్గ బీఎస్పీ నాయకులు కోటలో శనివారం అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్మ్ స్ట్రాంగ్‌ని హత్య చేసిన వారిపై  కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.ఆమ్ స్ట్రాంగ్ మరణం యావత్ బహుజన సమాజానికి తీరని లోటని గూడూరు నియోజకవర్గ అధ్యక్షులు అన్నెం మల్లిఖార్జున్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

**కోట, మేజర్‌న్యూస్:** కోట గ్రామం దళితవాడకు చెందిన టీడీపీ కార్యకర్త మర్రి గున్నయ్య గతంలో అనా రోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబానికి గూడూరు శాసనసభ్యులు డా.పాశం సునీల్ కుమార్  రూ.20వేలు ఆర్థిక సాయాన్ని అందించారు.ఆయన తరఫున ఈ సాయాన్ని బిట్ 1 ఎంపీటీసీ సభ్యులు దారా సురేష్ టీడీపీ నాయకులు మర్రి అనీల్ లు గున్నయ్య తల్లితండ్రులకు అందించటం జరిగింది. సందర్భంగా గుండయ్య తల్లిదండ్రులు గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు.



## ఉపాధి హామి పనులను సద్వినియోగం చేసుకోండి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయాన్ని  శనివారం తెలుగుదేశం పార్టి మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి(చిట్టి) సందర్శించారు. అనంతరం మండలంలో జరుగుతున్న ఉపాధిహామి పనులను గురించి ఆరా తీశారు. ఉపాధి హామి పనులను మండలంలోని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రదీప్ రాజు, గ్రామపంచాతీ నాయకులు పాల్గొన్నారు.



## ఆదర్శ ఉపాధ్యాయుడు రమణయ్య

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** 36 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తులను అందించి మే31న పదవి విరమణ పొంది, శనివారం ప్రాథమిక పాఠశాల చౌడేపల్లిలో పదవీ విరమణ మహోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేశవరెడ్డి  మాట్లాడుతూ రమణయ్య ఆదర్శ ఉపాధ్యాయుడని, ఇతను అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. జిల్లా ఎస్టియు అధ్యక్షులు  మదన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి  మోహన్  మాట్లాడుతూ ఎస్టీయు  సంఘానికి రమణయ్య  చేసిన సేవలు మరువలేనివని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ-2  తిరుమల, రాష్ట్ర ఉపాధ్యక్షులు  కడియాల మురళి, డివిజనల్ కన్వీనర్ నారాయణ స్వామి, ప్రధాన కార్యదర్శి సుధా కర్ నాయుడు, అసోసియేట్ అధ్యక్షులు బి ఎన్ ప్రకాష్, జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, యుటిఎఫ్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, మురళి, వెంకటరమణ, ఎస్టీయునాయకులు నారాయణ, మోహన్, వీరభద్రయ్య,మండల ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది.



## సి. మల్లవరంలో ఆర్ఓ ప్లాంట్ వద్ద లోపించిన పారిశుద్ధ్యం

(మొదటిపేజీ తరువాయి)

మేజర్ పంచాయతీలకు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆయనకు తీరిక దొరకడం లేదు. వర్షాలు కురుస్తున్నప్పటికీ పంచాయతీ ప్రజలకు నీరు అందించే ఆర్వో ప్లాంట్ వద్ద పారిశుధ్యం వేపించినప్పటికీ అధికారులు పట్టించుకోకపోతే పంచాయతీలో డయేరియా, జ్వరాలు, అంతివ్యాధులు ప్రబలే అవకాశం ఉంది.

**ప్రభలుతున్న అంటి వ్యాధులు...** సీమల్లవరం గ్రామపంచాయతీ పరిధిలో అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి. పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పూర్తిగా లోపించింది. పంచాయతీ అధికారులు పారిశుధ్యం పట్ల పట్టించుకున్న దాఖలాలు కనబడలేదు. దీంతో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు విష జ్వరాలు తో బాధపడుతున్నారు.

**పాఠశాల మరుగుదొడ్ల దురాక్రమణ....**

సీమలవరం గ్రామపంచాయతీ కాలూరు ఆర్వో వాటర్ ప్లాంట్ సమీపంలో గతంలో నిర్మించిన పంచాయతీ మరుగుదొడ్లను ఆర్ఓ ప్లాంట్ నిర్వాహకులు చేశారు. తన ఇంటికి సమీపంలో ఉండటంతో ప్రహరీ గోడను మరుగుదొడ్లకు కట్టివేసి సొంతంగా వాడుకుంటున్నారు. దాన్ని అడిగే ధైర్యం లేక పాఠశాల ఉపాధ్యాయుల సైతం మరోచోట మరుగుదొడ్లను నిర్మించుకున్నారు. పంచాయతి అధికారులు ఇదంతా తెలిసినప్పటికీ



స్పందించడం లేదు.

**నిధుల స్వాహా....** కాలూరు గ్రామంలో ఉన్న ఆర్వో ప్లాంట్‌కు సంబంధించిన నిధులు చెల్లించి రెండున్నర సంవత్సరం గడుస్తోంది. గతంలో ప్రతి నెల పంచాయతీకి ఈ ఆర్వో ప్లాంట్ నుంచి రూ.5వేలు చెల్లించేవారు. అప్పుడు వాటర్ క్యాన్ మూడు రూపాయలు లెక్కన విక్రయించేవారు. అయితే గత రెండున్నర సంవత్సరం మునుపు పంచాయతీ కార్యదర్శి వాటర్ ప్లాంట్ నిర్వాహకులను మార్పు చేశారు. పంచాయతీకి ఎక్కువ ఆదాయం రావాలని మార్పు చేస్తున్నట్లుగా అప్పట్లో పంచాయతీ కార్యదర్శి ప్రకటించారు. మార్పు చేసిన రోజు నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా పంచాయతీ కార్యాలయానికి ఆర్ఓ ప్లాంట్ యాజమాన్యం చెల్లించినట్లు దాఖలు లేవు. దీనిపై పంచాయతీ కార్యదర్శి గాని ఇతర అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు కనపడలేదు. ఆర్వో ప్లాంట్ యజమాని పంచాయతీకి నగదు చెల్లించాలని అడిగే ధైర్యం కూడా సెక్రెటరీ లేకపోవడం దారుణం. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్వో ప్లాంట్ ద్వారా వచ్చే నగదును పంచాయతీకి చెల్లించే విధంగా చర్యలు తీసుకొని, ఆర్వో ప్లాంట్ వద్ద లోపించిన పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే గత రెండు నాలుగు సంవత్సరాలుగా పంచాయతీకి చెందిన ఉన్న నగదును తిరిగి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు టిడిపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అయితే దీనిపై పంచాయతీ కార్యదర్శి దుష్యంత్ రెడ్డి ఎంతవరకు స్పందిస్తారో వేచి చూడాలి మరి.



## సిలికా మైన్ కోసం గ్రామీణులకు బెదిరింపులు!

(మొదటిపేజీ తరువాయి)

కేటాయిస్తే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని వాపోతున్నారు. చిన్న పిల్లలు, పశువులు అన్నీ ఇక్కడే తిరుగుతుంటాయని పేర్కొన్నాంటున్నారు. ఇప్పటికే చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామంలో వైసిపి ప్రభుత్వంలో నాయకులు బెదిరింపులు, కేసులు పెట్టినా గ్రామంలోని ఇళ్ల సమీపంలో మైన్‌కు భూమి కేటాయిస్తే కోర్టులను ఆశ్రయించి నిలుపుదల చేసుకుని ఉన్నారు. ప్రస్తుతం ఈ గ్రామంలో సైతం అధికారుల వ్యవహార శైలిపై కోర్టును ఆశ్రయించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ భూమిలో పేదలు ఇపుడు సైతం వేరుశనగ సాగు చేస్తున్నా అధికారులు ఆ భూమికి హద్దులు వేసే ప్రయత్నాలు సాగిస్తున్నట్లు ఆందోళన చేస్తున్నారు. ఇకనైనా అధికారులు ఈ బూమిలో సిలికా మైన్ మంజూరును ప్రజల మంచి కోరి విరమించు కోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఆర్‌కెవిబి.పేట పంచాయతీ రాజుల కండ్రిగ దళితవాడ వరకు

## వీధి దీపాల విద్యుత్ కనెక్షన్ ఎందుకు తొలగించారు

**గ్రామ సభలో నిలదీసిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి**

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఆర్‌కెవిబి పేట పంచాయతీ పరిధిలో ఉన్న రాజుల కండ్రిగ దళితులకు వరకు గతంలో పంచాయతీ నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేశారని ఎందుకు విద్యుత్ లైన్ తొలగించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని శనివారం జరిగిన గ్రామసభలో ఆయన అధికారులు నిలేశారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ  ఇదివరకు ఉన్న రాజులు హరిజనవాడ నుండి ఇందిరా కాలనీ వరకు పూర్తిగా సర్పంచ్ చెప్పిన ఎందుకు విద్యుత్తు లైన్ తొలగించారు. దాదాపుగా మూడు సంవత్సరాలు అవుతుంది ఎన్నోసార్లు పంచాయతీ సెక్రెటరీ గాని చెప్పడం జరిగింది దాని గురించి ఏమీ ఇంతవరకు స్పందన లేదు. గ్రామం వైపు వచ్చు పిఎంజిఎస్‌వై రోడ్డు పూర్తిగా మట్టి తోలడం జరిగింది. దీనివల్ల ఆ వర్షం పడినప్పుడు పూర్తిగా ఆ రోడ్డు పోవడానికి పాదాచాలు ఇబ్బంది పడుతున్నారు. రెండు మూడు సంవత్సరాలు నుంచి పంచాయతీ మీటింగ్లో చెప్తే వాళ్లే దాని గురించి పట్టించుకోవటం లేదు మూడోది చేపల చెరువు సర్పంచి ఎన్నికైన తొలి నెలలో వేలవేయడమైనది .ఆ తరువాత ఆ డబ్బు ఇంతవరకు నగదు చెల్లించారా లేదా తెలియడం లేదన్నారు. మిగిలిన మూడు సంవత్సరాలు ఇంతవరకు వేలం వేసిన ఆ డబ్బు రాలేదు కట్టించుకోలేదని చెప్తున్నారు దానిమీద సమాధానం చెప్పమని కోరడమైనది ఆర్కే వీబిపేట నుండి కార్వేటినగరం రోడ్డుకు వచ్చే దారిలో ఇందిరా కాలనీ బోర్ ఉంది అక్కడ కల్వర్టు  దెబ్బతింది. మూడు సంవత్సరాలు అవుతుంది ఇంతవరకు దాని గురించి పట్టించుకోలేదు ఎన్నిసార్లు చెప్పినా దానికి పంచాయతీ సెక్రెటరీ మాట్లాడుతూ ఏ సమస్య అయినా అర్జీ రూపంలో ఇవ్వాలని గ్రామ సభలో తెలిపారు. అర్జీ కావాలా అన్నారు. ఆర్‌కెవిబి పేట మలుపు వద్ద నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయని సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు చెప్పినా పంచాయతీ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఇచ్చిన సమస్యలను తరువాత జరిగే గ్రామ సభలో పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్ప దివ్య, పంచాయతీ కార్యదర్శి లోకేష్ సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## వీధి దీపాలు ఏర్పాటు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ మండపం మీద నుంచి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వరకు వీధి దీపాలు లేదని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ థామస్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేస్తుండగా వీధి దీపాలు లేదని ఎమ్మెల్యే దృష్టి తీసుకోవడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, ఈవో మణి దృష్టికి తీసుకోవడంతో వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్యేకి గ్రామ పంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ-ఒకరి పరిస్థితి విషమం





**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని ఆమినిగుంట దగ్గర శనివారం ఉదయం పది గంటల సమయంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్నాయి. పోలీసుల వివరాల మేరకు ఆమినిగుంటకు చెందిన దేవరాజులు కుమారుడు త్రిమూర్తి (22) పొలం వద్దకు వెళ్ళి వస్తుండగా సోమల వైపు నుండి చౌడేపల్లికి వస్తున్న సోమల మండలం ,నెల్లిమంద,తెట్టిపల్లి కి చెందిన గంగిరెడ్డి కుమారుడు జయరామి రెడ్డి (52)అను వ్యక్తి తన ద్విచక్రవాహనం అదుపు చేయలేక అటుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారులకు ఇద్దరికీ గాయాలయ్యాయి. ప్రమాదాన్ని చూసిన స్థానికులు ఇద్దరినీ చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రా నికి చేర్పించారు. ప్రథమచికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం మదనపల్లికి రెఫర్ చేశారు.

## ఘనంగా బిజెపి నేత శ్యామ్ ముఖర్జీ జయంతి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్యామప్రసాద్ ముఖర్జీ 123వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం శ్రీరాంనగర్ కాలని 109 బూత్ లో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డా శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతినీ బిజెపి జిల్లా అధ్యక్షులు డా. చంద్రప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కంద్రిగ ఉమా, బిజెపి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్. శైలజ, నారాయణ. ప్రియాంక, నాని, తేజ పాల్గొనడం జరిగింది.

## హిందూ ధర్మ పరిషత్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి నామం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ నగర్ కాలనీలో శ్రీ విద్యా జ్యోతి పబ్లిక్ హైస్కూల్లో శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి నామకరణం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి నామాలను108 సార్లు పేపర్లో రాయించారు. వెంకటేశ్వర స్వామి నామం పటిస్తూ వెంకటేశ్వర స్వామి చిత్రపటానికి పుష్పాలతో పూజలు చేసి కర్పూర హారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా మెంబర్ పోతుకుంట రాజ్ కుమార్. విద్య జ్యోతి హైస్కూల్ హెడ్మాస్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి. ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాళికామాత అలంరణలో బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారిని శనివారం కాళికామాత అలంకరణలో కొలువు తీర్చారు.రంగురంగుల పూలు బంగారు ఆభరణాలతో అమ్మవారి ఉత్సవ మూర్తిని,స్వయంబు శిలనుఅర్చకులు ముస్తాబు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు.ఆషాడ మాసం ప్రారంభం కావడంతో వేకువజాము నుండి భక్తుల రద్దీ కొనసాగుతుంది.భక్తులకు అవసరమైన సదుపాయాలను అధికారులు ,సిబ్బంది ఏర్పాటు చేశారు.

## బాల కేంద్రాల ప్రారంభోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో రెండు రోజులు పాటు జరిగే సంస్కృతి బాలకేంద్రం శనివారం ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య జి. ఎస్. ఆర్.కృష్ణమూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉచితంగా పిల్లలకు సంస్కృతం నేర్పే ఈ కేంద్రాలను తిరుపతి విశ్వవిద్యాలయలో ని సంస్కృత వికాస కేంద్రం గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్నారు. ఇందులో వందలాదిమంది ఆసక్తి కలిగిన పిల్లలు సంస్కృతం మాట్లాడడం శ్లోకాలు చదవడం, మొదలైన విషయాలను నేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా కులపతి మాట్లాడుతూ నగరంలో వేరువేరు ప్రదేశాలలో 50 సంస్కృత కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సుముఖంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృత భారతి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నందన భట్ అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర సంయోజకులు సమీర్ సాహ, శిక్షకులు విద్యాసుధ ప్రీతి సురేష్, సుబ్రహ్మణ్యం, మణికంఠ వాళ్ళు పాల్గొన్నారు.

## ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో అరుదైన సర్జరీ

**తిరుపతి ఎడ్యుకేషన్. మేజర్ న్యూస్:**



కుడి సంకలో నాలుగేళ్లుగా కణితతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఓ వ్యక్తికి అరుదైన శాస్త్ర చికిత్సతో కణితను తొలగించినట్లు ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ డి.విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ లో నిర్వహించిన సమావేశంలో సి.ఓ.ఓ డాక్టర్ శ్రీధర్ ముని, డాక్టర్ డి.విజయ్ కుమార్ మాట్లాడారు. 62 సంవత్సరాల స్వామి అనే వ్యక్తి కుడి చంకలో కణితతో బాధపడుతూ ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ వైద్యులను సంప్రదించారు. ఈ క్రిటికల్ కేసులో డా డి.విజయ్ కుమార్ రెడ్డి రెఫర్ చేశారు. దీంతో స్వామి ఆ కణిత నాలుగేళ్ళ ముందు గమనించారని, మెల్లగా అది పెరుగుతూ వచ్చిందని, నడిచినప్పుడు, పడుకున్నప్పుడు ఇబ్బందికరంగా ఉందని చెప్పారు. పేషెంట్ కి డా విజయ్ కుమార్ అరుదైన ప్లాస్టిక్ సర్జన్ ఆపరేషన్ చేసి బయటకు కనిపించిన కణిత 15ఇంటు12 ఐతే ఆపరేషన్ చేసి కణిత తీసాక 15 సెంటీమీటర్ ఉండడాన్ని ఆశ్చర్యపరిచిందని చెప్పారు. ఇది చాతి కండరాల వెనుక నుండి మొదలయి చంక కుడి బుజం కింద భాగము మీదుగా ఉందని, చేయిలో ట్రిసెప్స్ లోపలికి చొచ్చుకుని వెళ్లిందన్నారు. కొవ్వు కణితలు సాధారణం అయినప్పటికి చాతి నుండి మొదలయి చేతి వరకు ఉండడం చాలా చాలా అరుదని పేర్కొన్నారు. ఆపరేషన్ తరువాత ఆ పేషెంట్ కు మునుపటి ఇబ్బందులన్నీ తగ్గిపోయి హాయిగా పేషెంట్ స్వామి జీవిస్తున్నట్లు తెలిపారు. డా విజయ్ కుమార్ రెడ్డి కి హాస్పిటల్ యాజమాన్యానికి తన కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అరుదైన శాస్త్రచికిత్సలు చేస్తూ ప్రజలకు విశిష్ట సేవలందిస్తామని ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ సి.ఓ.ఓ డాక్టర్ శ్రీధర్ ముని, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవాలి



**గుడిపల్లి, మేజర్ న్యూస్:** కుప్పం రోసా మిస్టికా ఇండో జర్మన్ స్కూల్ నందు శనివారం నాడు పిఈఎస్ ఆసుపత్రి వారి పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల వ్యవస్థాపకురాలు రూబీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక పి.ఈ.ఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో తమ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య సేవలను అందించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సిస్టర్ జేస్ మేరీ కి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ పాఠశాలలో ఎంతో మంది పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, మారుమూల ప్రాంతాల నుండి కూడా ఇక్కడికి వచ్చి చదువుకుంటున్నారని అటువంటి వారికి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలను తమ పాఠశాల ఆధ్వర్యంలో అందించడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. వైద్యులు ఇచ్చిన సూచనల మేరకు విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రతిరోజు దినచర్యలో భాగంగా చేసుకుని ఆరోగ్యంగా ఉండాలంటూ తెలిపారు. మనం ఎంత ఆరోగ్యంగా ఉంటామో చదువులలో, క్రీడల్లో రాణించే అవకాశాలు మెండుగా ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, పిఈఎస్ ఆసుపత్రి సిబ్బంది, పిఆర్ఓ వెంకటేష్, వీఆర్ఏలు అంజి, మనీ, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** సీజనల్ వ్యాధులపై ప్రతి విద్యార్థికి కనీస అవగాహన అవసరమని ఆయుష్ కి చెందిన డీ.ఎం.పురం ఆయుర్వేదిక్ డాక్టర్ దీపిక పేర్కొన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు కేశవులు అధ్యక్షతన జరిగింది. ప్రపంచ జోనోసిస్ డే సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జూనోసిస్ అనగా జంతువుల నుండి మానవులకు సంక్రమించే వ్యాధులు అని హెచ్.ఎం కేశవులు వాటిపై విద్యార్థులకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. పిల్లల మరణాలు ఎక్కువగా సంభవించే 5ముఖ్య అంశాలలో డయేరియా ప్రముఖమని నివారణ చర్యలను డాక్టర్ దీపిక విద్యార్థులకు వివరించారు.మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వంటి అనేకరకాల సీజనల్ వ్యాధులకు వ్యక్తిగత మరియు పరిసర పరిశుభ్రత లేకపోవడం, బహిరంగంగా మలమూత్ర విసర్జన చేయడం, చేతులను సక్రమంగా శుభ్రపరుచుకోక పోవడం కారణాలని వివరించారు.వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థులకు సూచనలిచ్చారు.సీజనల్గా సంక్రమించే ఏ వ్యాధులకు ఐనా ఆయుర్వేదిక్ మెడిసిన్ ఉచితంగా లభిస్తుందని విద్యార్థులు, ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాద్యాయులు తిరుమలరాజు, హరిత, వెంకటరమణయ్య, చిన్నయ్య చెట్టి, డిల్లిబాబు, మాలతి, రాములు, రంజిత్‌కుమార్, సుమతీ, దేశయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా వర్కర్స్ వేతనాలు కోత

**అవినీతి సిడిపిఓపై చర్యలు తీసుకోవాలి**

**యూనియన్ గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు డిమాండ్**

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**

కార్వేటినగరం ప్రాజెక్టులో వర్కర్స్ వేతనాలు కోత విధిస్తూ, అక్రమ వసూళు చేస్తున్న అవినీతి సిడిపిఓపై చర్యలు తీసుకోవాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులో ఓ నాయకురాలు ను అడ్డం పెట్టుకొని వర్కర్స్ ను బెదిరిస్తూ అక్రమ వసూళ్లు చేస్తున్నారు. ఎవరైనా ఇవ్వకపోయినా, అడిగినంత ఇవ్వక పోయినా వారిపై రకరకాల ఇబ్బందులు పెడుతూ బెదిరిస్తున్నది. విజిట్ పేరుతో బెదిరి స్తూ మీ పిర్యాదులు అందాయని తపుడు ప్రచారం చేస్తున్నది. ఇలాంటి వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసు కోకపోవడంతో పలు అనుమానాలకు దారి తీస్తున్నది.పిడి నేను చెప్పిందే చేస్తుందని కాబట్టి నేను అడిగింది మీరు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడుతున్నది. కొంత మందిపై కక్షకట్టి ఇష్టారాజ్యంగా వేతనాలు ప్రతినెల ఉద్దేశపూర్వకంగా కోత విధిస్తున్నది. సమస్యలను పరిష్కారం కోసం పోరాటంలో 42 రోజులు సమ్మె అనంతరం వర్కర్లను ఇష్టారాజ్యంగా బెదిరి స్తున్నది. నాయకుల పై కూడా ఒత్తిడి తీసుకువచ్చి డబ్బులు వసూలు చేసి ఇవ్వాలని బెదిరిస్తున్నది. ఎస్ఆర్ పురం మండలంలో కొంతమంది నాయకులు వేతనాలు ప్రతినెల కొత్త విధిస్తున్నది. అడిగితే సమాధానం లేదు. ఇలాంటి అవినీతి అధికారపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## అమ్మకు వందనంతో మొక్కలు నాటండి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:**

భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా ఓబీసీ మోర్చా కోశాధికారి శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలం సొన్నేపల్లి గ్రామంలో అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలని తద్వారా కాలుష్యాన్ని పూర్తిగా నివారించవచ్చని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రకటించిన అమ్మకు వందనం కార్యక్రమం విజయవంతం చేయాలని కూడా ఆయన పిలుపునిచ్చారు.



# సంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**జిల్లాకు 18,500 డోసుల ఏఆర్వి వ్యాక్సిన్ సరఫరా**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**




**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జంతువుల నుండి మనుషులకు మరియు మనుషుల నుండి జంతువులకు సంక్రమించు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా స్థానిక పశుసంవర్ధక శాఖ- బహువిధ పశు వైద్యశాల కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, జిల్లాజాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, నగర మేయర్ అముద, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ ర్యాబిస్ వ్యాధి టీకాలను వేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జంతువులతో మానవుని సహచర్యం ఎంతో ప్రాచీనమైనదని తెలిపారు. మనుషులు, పశువుల సహచర్యంతో జూనోటిక్ వ్యాధులు సంక్రమిస్తాయని జంతువుల నుండి మనుషులకు, మనుషుల నుండి జంతువులకు సంక్రమించు వ్యాధులను 280 వరకు గుర్తించబడ్డాయని అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాకు 18,500 డోసుల ఏఆర్వి వ్యాక్సిన్ సరఫరా చేయడం జరిగిందని, ఈ వ్యాక్సిన్‌ను జిల్లాలో అన్ని వెటర్నరీ ఆసుపత్రులలో, రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంటూ ఉచితంగా కుక్కలకు వేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా చిత్తూరు పట్టణంలో పెంపుడు కుక్కలు, వీధి కుక్కల ద్వారా ప్రజలకు ఎటువంటి హాని జరగకూడదని ఒక ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి దాదాపు 1500 కుక్కలకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ వ్యాక్సిన్‌లు కుక్కలకు ఇవ్వడం ద్వారా అవి మనుషులను కరిచినప్పుడు వాటి వలన వచ్చే సంక్రమిత వ్యాధుల నుండి మనుషులను కాపాడవచ్చునని తెలిపారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు మాట్లాడుతూ లూయిస్ పాశ్చర్ అను శాస్త్రవేత్త మొదటిసారిగా 1885, జూలై 6 న పిచ్చికుక్క కాటుకు గురైన బాలునికి వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక టీకా మందు విజయవంతంగా ఇచ్చినందుకు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతున్నదన్నారు. జూనోటిక్ వ్యాధులకు సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ నందు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అతిథుల చేతుల మీదుగా అందజేశారు.



# పదవి విరమణ పొందిన హోంగార్డులకు సన్మానం

**ఆర్థిక చేయూతనిచ్చి ఐక్యత చాటిన హోంగార్డులు**

**5లక్షల చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో హోంగార్డులుగా పనిచేస్తు శనివారం పదవి విరమణ పొందిన హోంగార్డులు రాధాకృష్ణ, గోపాల్ రెడ్డిలను జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా సన్మానించారు. హోంగార్డుల విశేష సేవలకు కానుకగా జిల్లా హోంగార్డులందరూ తమ ఒక్కరోజు వేతనాన్ని హోంగార్డుకు ఆర్థిక చేయూతనిచ్చి తమ ఐక్యత చాటుకున్నారు. సంబంధిత 5 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు పదవి విరమణ పొందిన హోంగార్డు రాధాకృష్ణ, గోపాల్ రెడ్డికి అందజేశారు. మంచి మనస్సుతో ముందుకు వచ్చిన జిల్లా హోంగార్డుల ఐక్యతను జిల్లా ఎస్పీ అభినందించారు. అలాగే టిటిడి విజిలెన్సులో విధులు నిర్వహిస్తు మే నెలలో అనారోగ్యంతో హోంగార్డు మోహన్ మృతి చెందారు. హోంగార్డు కుటుంబ సభ్యులకు ఆర్థిక చేతునిస్తూ జిల్లా హోంగార్డులు తమ ఒకరోజు వేతన నిధి నుంచి 5 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చారు. ఈ చెక్కును మోహన్ భార్య కవితకు జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన వెంకట్రావు, హోంగార్డ్స్ డీఎస్పీ చిరంజీవి, ఆర్ఐ పోతల రాజు, పదవి విరమణ పొందిన హోంగార్డులు, దివంగత హోంగార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నాణ్యమైన నీటినే సరఫరా చేయాలి

**శుద్ధ నీటి కేంద్రాలను తనిఖీలు చేయండి**

**కమిషనర్ డా. జె అరుణ**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** కాలానుగుణమైన వ్యాధుల నియంత్రణ చర్యల్లో భాగంగా నగరం లో నాణ్యమైన నీటి సరఫరా చేయాలని, ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలు పటిష్టంగా తీసుకోవాలని కమిషనర్ డా.జె.అరుణ ఇంజనీరింగ్ అధికారులు, అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు. నగరంలో నీటి సరఫరా నాణ్యత, లీకేజీల నివారణ, నీటి శుద్ధి ప్లాంట్ల తనిఖీ తదితర అంశాలపై శనివారం సాయంత్రం ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ డయేరియా, ఇతర సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం నీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం సరఫరా చేస్తున్న బోర్ వాటర్, ఎన్టీఆర్ జలాశయం నీటి నాణ్యతను రోజువారీగా మానిటర్ చేయాలన్నారు. ప్రధానంగా పైప్ లైన్లలో మొదట, మధ్య, చివర గృహాల వద్ద నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి నమోదు చేయాలన్నారు. వార్డుల వారీగా లీకేజీల నివారణ కు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. నగరంలోని అన్ని వార్డుల పరిధిలో శుద్ధ నీటి కేంద్రాలను తనిఖీ చేయాలని, లైసెన్సులు పొందారా, సక్రమంగా రెన్యువల్ చేస్తున్నారా, శుద్ధ నీటిలో కెమికల్ కాంపోనెంట్, ఈ కోలై బ్యాక్టీరియా, పీహెచ్ వంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. నీటి సరఫరా పై నిర్దేశించిన రిపోర్టులను రోజువారి గా సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంఈ గోమతి, డీఈలు వెంకట ప్రసాద్, రమణ, ఏఈలు, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# లక్ష్యాల వైపు అడుగులేసి జిల్లాకు చేరుకోనున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**ప్రియతమ నేత ప్రసాదరావు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధమైన టిడిపి శ్రేణులు ప్రజలు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన దగ్గుమళ్ళ ప్రసాద రావు పార్లమెంటురీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఎంపికై, లోక్‌సభలో చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి, చిత్తూరు పార్లమెంటు అభ్యున్నతి కోసం ఢిల్లీలో కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు సమర్పించి, లక్ష్యాల వైపు అడుగులేసి, విజయ దరహాసంతో చిత్తూరు జిల్లాకు విచ్చేయనున్నారు.

ఈ నేపథ్యంలో ప్రసాద రావుకి ఘన స్వాగతం పలికేందుకు తెలుగు తమ్ముళ్ళు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలు సిద్ధమయ్యారు. తమ అభిమాన నేత ప్రసాదరావు రాక కోసం ఎదురుచూస్తున్నారు.



# నేడు జిల్లాలో యుపీఎస్సీ పరీక్షలు

**జిల్లాలో పది పరీక్ష కేంద్రాలు**

**హాజరుకానున్న 5273 మంది అభ్యర్థులు**

**పరీక్షలకు పటిష్ట ఏర్పాటు**

**జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేటి నుంచి జిల్లాలో జరుగునున్న యూపీఎస్సీ పరీక్షలుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు డిఆర్ఓ అధికారులతో ఆదివారం జరగనున్న యుపిఎస్సి పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. 7న యుపిఎస్సి నిర్వహించనున్న ఈపీఎఫ్ఓలోని పర్సనల్ అసిస్టెంట్ పోస్టులకు ఉ. 9.30 నుండి ఉ 11.30 వరకు 3 సెంటర్లలో ఈఎస్ఐసి లోని నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు మ.2.30 నుండి మ.4.30 వరకు 7 సెంటర్లలో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఈ పరీక్షలకు మొత్తం 10 సెంటర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 5273 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షల కొరకు 10 మంది తహసిల్దార్లను లైజన్ అధికారులుగా, 6 జిల్లా అధికారులను సహాయ సమన్వయ అధికారులుగా విధులు కేటాయించామని ఆర్.డి.ఓ పరీక్షా పేపర్ల కస్టోడియన్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం,విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖల అధికారులు చూడాలని, త్రాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలం లో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్ టి సి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఈపీఎఫ్ఓ పరీక్షా కేంద్రాలు...** 50008 ఎస్వి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఎస్ వి యూనివర్సిటీ క్యాంపస్, 50015 శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, 50005 శ్రీపద్మావతి గర్ల్స్ హై స్కూల్, బాలాజీ కాలనీ, ఈఎస్ఐసి పరీక్షల కేంద్రాలు, 50008 ఎస్వి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఎస్వి యూనివర్సిటీ క్యాంపస్, 50007 ఎస్వి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, ప్రకాశం భవన్, ఎస్ వి యూనివర్సిటీ, 50015 శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 50001 శ్రీపద్మావతీ మహిళా జూనియర్ కాలేజ్ (వింగ్ - ఏ) 50006 ఎస్ వి యూనివర్సిటీ క్యాంపస్ హై స్కూల్, బాలాజీ కాలనీ 50005 శ్రీపద్మావతి గర్ల్స్ హై స్కూల్, వెస్ట్ చర్చ్ రోడ్డు, బాలాజీ కాలనీ 50010 ఎస్.వి. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, కే.టీ రోడ్, ఈ సమావేశంలో ఆర్డీఓ తిరుపతి నిషాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శరవేగంగా మురుగు నీటి కాలువల్లో పూడికతీత పనులు

**రోజు వారి లక్ష్యాల మేరకు డ్రైనేజీల శుభ్రత పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్ డా. జె అరుణ**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో మురుగునీటి కాలువల్లో పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. "స్టాప్ డయేరియా క్యాంపెయిన్" కాలానుగుణమైన వ్యాధుల నియంత్రణలో భాగంగా నగరంలోని అన్ని మేజర్, మీడియం, మైనర్ డ్రైనేజీల్లో యుద్ధ ప్రాతిపదికన పూడిక తీత, శుభ్రత పనులు జోరందుకున్నాయి. డ్రైనేజీల్లో పూడికతీత పనులను నగర కమిషనర్ డా. జె అరుణ శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డుల్లో జరుగుతున్న కాలువల పూడికతీత పనులను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. యాక్షన్ ప్లాన్ ప్రకారం రోజువారిగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు జరిగాలన్నారు. వార్డుల పరిధిలో మీడియం, మైనర్ డ్రైన్లను గ్యాంగ్ వర్క్ లు నిర్వహించి శుభ్రం చేయించే పనులు సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. మేజర్ డ్రైనేజీ కాలువలో జేసీబీలతో చేస్తున్న పూడికతీత పనులపై అధికారులతో చర్చించారు. మొత్తం 40 కిలోమీటర్ల మేజర్ కాలువలు ఉండగా ఇప్పటివరకు 9. 5 కిలోమీటర్లు మేర పూడిక తొలగించినట్లు అధికారులు వివరించారు. ఇదే సమయంలో దోమల నియంత్రణ చర్యల్లో భాగంగా స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవడం, వ్యర్థాలను ఒకే చోట పడేయకుండా చూడడం, సదరు ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం వంటి పనులు వేగవంతం చేయాలన్నారు. స్టాప్ డయేరియా, కాలానుగుణమైన వ్యాధుల నియంత్రణ కోసం నగరపాలక సంస్థ చేస్తున్న పనులకు నగర ప్రజలు తమ వంతు సహకారం అందించాలని, వ్యర్థాలను కాలువలు, వీధుల్లో పడేయరాదని, ఖాళీ స్థలాలను సంబంధిత యజమానులు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా అనిల్ కుమార్ నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## కారణం చూపకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేశారు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కారణం చెప్పకుండా తమను వైకాపా నుండి సస్పెండ్ చేశారని చిత్తూరు నగర పరిధి లోని 19వ డివిజన్ కార్పొరేటర్ కుట్టి రాయల్, 36వ డివిజన్ కార్పొరేటర్ అలీషా తెలిపారు. శనివారం చిత్తూరు ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 2010వ సం, నుండి వైకాపా పార్టీ అభివృద్ధి కోసం పని చేశానని తనను అకారణంగా సస్పెండ్ చేశారని 19వ డివిజన్ కార్పొరేటర్ కుట్టి రాయల్ తెలిపారు. తాను జనసేన, టీడీపీ కండువా వేసుకోక పోయిన ఎందుకు సస్పెండ్ చేశారో తెలియడం లేదన్నారు. ఉదేశపూర్వకంగా పార్టీకి కష్టపడుతున్న వారిని సస్పెండ్ చేయడం ఏమిటని ఈ విధంగా సస్పెండ్ చేసి మనోవేదనకు గురిచేసారని వాపోయారు. అనంతరం36 డివిజన్ కార్పొరేటర్ అలీషా మాట్లాడుతూ అకారణంగా సస్పెండ్ చేయడం బాధాకరమని తమకు జరిగిన అన్యాయాన్ని హై కమాండ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. వైఎస్ఆర్సిపి నుండి 24 మందిని సస్పెండ్ చేశారు. అందులో మా పేరు అయితే 22మంది కార్పొరేటర్లు, మేయర్ డిప్యూటీ మేయర్ టీడీపీ పార్టీలో చేరారు. మేము వైసీపీ పార్టీలోనే ఉన్నాము. ఉద్దేశపూర్వకంగా వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా పోటీ చేసిన విజయానంద రెడ్డి కష్టపడే వారిని పార్టీలో నుండి సస్పెండ్ చేశారు. పార్టీలో ఒకరే ఉండాలని అనుకుంటున్నారు. పూతలపట్టు, జీడీ నెల్లూరు ఓడిపోవడానికి విజయానంద రెడ్డి కారణం అని, ప్రజలను ఓటు వేయమని అడగడం పోయి ఓటు వేయాలని దౌర్జన్యం చేశారన్నారు. ఆయన అనుచరులు కారణంగా పార్టీకి ప్రజలు ఓటు వేయలేదన్నారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతం కావాలంటే విజయానందరెడ్డిని తొలగిస్తే పార్టీకి మంచిదన్నారు. తమను ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ పై జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులకు పిర్యాదు చేస్తామని వారి ఆదేశామేరకు నడుచుకుంటామని తెలిపారు.




# 53ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**మోటారు సైకిల్ తో పాటు ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఖాజీపేట మండలం లోని పొద్దుటూరు అటవీ ప్రాంతంలో శనివారం 53 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒక మోటారు సైకిల్‌తో సహా ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్సు ఇన్చార్జి, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో కడప సబ్ కంట్రోల్‌కు చెందిన ఆర్ఎస్ఐ పి.నరేష్ టీమ్ శుక్రవారం రాత్రి పొద్దుటూరు రేంజి లోని ఖాజీపేట ఫారెస్టు డివిజన్ నుంచి కూంబింగ్ చేపట్టారు. స్మగ్లర్లు శనివారం తెల్లవారు జామున నాగసానిపల్లి రేంజిలోని పోతభక్తునిబావి ప్రాంతం చేరుకునే సరికి కొందరు వ్యక్తులు మోటారు సైకిల్ తో అనుమానాస్పదంగా కనిపించారు. వీరిని సమీపించే సరికి స్మగ్లర్లు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్సు పోలీసులు ముగ్గురిని పట్టుకోగలిగారు. వీరిని విచారించగా కొన్ని ఎర్రచందనం దుంగలను కూలీల ద్వారా సేకరించామని, వాటిని రవాణా చేయడానికి సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. దుంగలు దాచి ఉంచిన ప్రదేశంలో చూడగా, అక్కడ 53 ఎర్ర చందనం దుంగలు కనిపించాయి. వీటిని స్వాధీనం చేసుకుని ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. పట్టుబడిన స్మగ్లర్లు కడప జిల్లా ఖాజీపేట మండలానికి చెందిన దాడిబోయిన గురుప్రసాద్ (37), మైదుకూరు మండలంకు చెందిన తమ్మిశెట్టి వెంకటేష్ (24), బత్తల శివ (25)లుగా గుర్తించారు. పారిపోయిన మరో ముగ్గురు కోసం గాలింపులు చేపట్టారు. అరెస్టయిన వారిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. పట్టుబడిన ఎర్రచందనం దుంగల విలువ సుమారు రూ.20లక్షల వరకు ఉంటుందని తెలియజేశారు.



# నకిలీ పత్రాలతో భూ కబ్జా యత్నం

**అడ్డుకున్నందుకు తమపై రాజకీయ పేరుతో దౌర్జన్యం : అవిలాల లోకనాథరెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వేదాంతపురం గ్రామ పంచాయితీలోని సర్వే నెంబర్లు 216, 221/1,221/2,219/10లోని ఎకరా 97 సెంట్లు భూమికి సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించి కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని. అక్రమ కట్టడాలను అడ్డుకున్నందుకు తమపై రాజకీయ రంగు పూసి దౌర్జన్యం చేస్తున్నారని అవిలాలకు చెందిన లోకనాథరెడ్డి తెలిపారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సదరు భూమిని తాము ఎప్పుడూ ఎవరికి విక్రయం చేయలేదన్నారు. అయితే ఈ భూమిని ఎలాగైనా దక్కించుకోవాలని కృష్ణమూర్తి, మమత, బిల్డర్ శ్రీనివాసులు నకిలీ పత్రాలు సృష్టించి కాజేసేందుకు కుట్ర పన్నారన్నారు. దీన్ని తాము అడ్డుకోవడంతో వారు ఇప్పటికే మూడు సార్లు కోర్టులో కేసు వేశారని తెలిపారు. అయినా న్యాయ స్థానం సద్గురు భూమి తమకే చెందుతుందని తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయినా సదరు వ్యక్తులు ఎలాగైనా తమ భూమిని దక్కించుకోవాలనే ఉద్దేశంతో మళ్లీ హైకోర్టులో దావా వేశారని తెలిపారు. హైకోర్టు మాకు ఇంజక్షన్ ఆర్డర్లు జారీ చేసింద న్నారు. కోర్టు ఇచ్చిన ఇంజక్షన్ ఆధార్ను గౌరవించి తాము భూమిలోకి ప్రవేశించలేదన్నారు. అయితే గత వారం రోజుల నుంచి కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా భూమిలో దౌర్జన్యంగా వారు నిర్మాణ పనులు జరుపుతుండడంతో తాము అడ్డుకోవడం జరిగిందన్నారు. అయితే తమ భూమి సమస్యలకు వారు రాజకీయ రంగరు జోడించి వివాదస్పందం చేయడం దారుణమ న్నారు. తమ భూమిని తాము కాపాడుకునేందుకు చేసే ప్రయత్నానికి రాజకీయం చేయడం సరికాదన్నారు. కోర్టు ఉత్తర్వులను దిక్కరించి దౌర్జన్యంగా నిర్మాణాలు చేస్తున్న వారిపై కోర్టు దిక్కార పిటిషన్ వేయనున్నట్లు తెలిపారు. తమ భూమిలో అక్రమణదారుల చేపడుతున్న నిర్మాణాలను అడ్డుకుంటే దౌర్జన్యం చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి తమ భూమిని కాపాడడంతో పాటు తమ రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో చంద్రశేఖరరెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.




# స్విమ్స్‌కు పుర్వవైభవం తీసుకొస్తాం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్విమ్స్ ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకొచ్చి ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆరణి స్పష్టంచేశారు. శనివారం సాయంత్రం స్విమ్స్ వైద్య అధికారులతో కలిసి ఆసుపత్రిని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణికి స్విమ్స్ డైరక్టర్ ఆర్ వి కుమార్ స్వాగతం పలికారు. అనంతరం స్విమ్స్ ఆస్పత్రిలో జరుగుతున్న సర్వీసులు, అభివృద్ధి పనులను పవర్ పాయింట్ ద్వారా డైరక్టర్ ఆర్ వి కుమార్ వివరించారు. స్విమ్స్ ద్వారా మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నట్లు డైరక్టర్ తెలిపారు. అయితే స్విమ్స్ లో ఉన్న టీచింగ్, నర్సుల ఖాళీ పోస్టులను భర్తీ చేస్తే మరింత మెరుగైన వైద్యాన్ని రోగులకు అందిస్తామని చెప్పారు. ప్రాణదాన పథకం నిధులు ఏవిధంగా నడుస్తోందని ఎమ్మెల్యే ఆరణి ప్రశ్నించగా ప్రాణదానం పథకం కింద తమకు నిధులు టిటిడి ఇవ్వడం లేదని డైరక్టర్ తెలిపారు. అర్హులైన వారందరికీ ఆరోగ్యశ్రీ ఎందుకు అమలు చేయడం లేదంటూ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అడిగారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం అందిస్తే పూర్తి స్థాయిలో నిధులు రాకపోవడానికి తోడు ప్రాణదానం పథకం కింద నెలవారి నిధులను టిటిడి నిలిపివేసినట్లు వైద్యులు వివరించారు. ఆరోగ్యశ్రీ పథకం నిధులు 60కోట్లు పెండింగ్ ఉన్నట్లు డైరక్టర్ తెలిపారు. శ్రీబాలాజీ ఇన్స్ టూట్ ఆఫ్ ఆంకాలజీలో కొత్త పరికరాల కొనుగులకు అనుమతి రావాల్సి ఉందని డైరక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ లతో పాటు కేంద్ర సహకారంతో స్విమ్స్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అలాగే రుయా ఆస్పత్రిని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీకి వచ్చిన ఎమ్మెల్యేకు సూపరింటెంట్ రవి ప్రభు, డిఎం అండ్ హెచ్ ఎం శ్రీహరి ఇతర వైద్యులు స్వాగతం పలికారు. మొదట ట్రయేజ్, ఎమర్జన్సీ వార్డ్, న్యూరో సర్జరీ వార్డ్ ను ఎమ్మెల్యే పరిశీలించి రోగులను వైద్యం అందుతున్న తీరును ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యులు ఎమ్మెల్యేకి వివరించారు. తెలుగు గంగ వాటర్ రుయాకు అందించాలని వైద్యులు ఎమ్మెల్యే దృష్టి తీసుకొచ్చారు. కొత్త భవనాలు పూర్తయితే రోగుల రద్దీని తట్టుకునేందుకు అవకాశం కలుగుతుందని డాక్టర్లు వివరించారు. రుయా అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. రుయా అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని ఆయన వైద్యులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌లను కలిసి రుయాకు అవసరమైన నిధులను తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేష్‌యాదవ్, బాబ్జీ, జనసేన నాయకులు రాజారెడ్డి, బండ్ల లక్ష్మీపతి రాయల్, రాజేష్ ఆచ్చారి, వంశీ, గోవింద్, అలాగే ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఏ.చంద్రశేఖరన్, ప్రసూతి వైద్యశాల సూపరి టెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, డాక్టర్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సత్యనారాయణ మూర్తి, ఏఆర్ఎంఓ డాక్టర్ హరికృష్ణ, సురేష్ బాబు, ఏటుకూరి గిరిబాబు, కేసీ సుబ్రహ్మణ్యం, రాజా, ఏడి రమేష్ బాబు, గిరి కుమార్, పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.



## వైరస్ రాకుండా కుక్కలను కాపాడుకోవాలి

### – వెటర్నరి ఏడి రమణయ్య



**వాకాడు, మేజర్‌న్యూస్:** కుక్కలకు వైరస్ రాకుండా పలు రకాల వ్యాధులకు వాక్సినేషన్ చేయించుకొని జంతువులను కాపాడుకోవాలని వాకాడు పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ రమణయ్య తెలిపారు. శనివారం వాకాడు పశు వైద్యశాలలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం కార్యక్రమం కుక్కలకు టీకాలు వేశారు. పశువైద్యాధికారి రమణయ్య మాట్లాడుతూ పశువుల నుంచి మనుషులకి, మనుషుల నుంచి పశువులకి సంక్రమించే వ్యాధులను గురించి ఆయన అవగాహన కల్పించారు, వైరస్‌లో రాబిస్ ముఖ్యమైనదని కుక్కకాటు వల్ల మనుషులకు సంక్రమిస్తుందని అప్పటికప్పుడే వైద్య సలహాలతో చికిత్స చేసుకోవాలన్నారు, ముఖ్యంగా జంతువుల వల్ల వైరస్ మనుషులకు వస్తుందని గతంలో కూడా కోవిడ్ యానిమల్ వైరస్ మనుషులకి సంక్రమించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు ఆంత్రిక్స్, ఫంగస్ ఇన్ఫెక్షన్ పలు రకాలైన జంతువుల ద్వారా మనుషులకు వస్తుందని తెలిపారు.కుక్కల వైరస్ వల్ల కలుగు నష్టాలు గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపడుతున్నామన్నారు, పెంపుడు జంతువులు పెంచుకునేవారు జాగ్రత్త పడాలన్నారు, పెంపుడు జంతువులు కూడా ఎప్పటికప్పుడు వైరస్ రాకుండా పశు వైద్య అధికారుల సలహాలు,సూచనలు పాటించాలన్నారు . కుక్కలకు జంతువులకు పలు రకాల వైరస్ రాకుండా పశువైద్యశాలలో వాక్సినేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొలగునూరు పశు వైద్యాధికారి కృష్ణ, పశు వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ సహకార దినోత్సవం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** 102వ అంతర్జాతీయ సహ కార దినోత్సవం చౌడేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు డిసిసి బ్యాంక్ చౌదేపల్లె బ్రాంచ్ వెంకటేష్ బాబు మరియు పాక్స్ సీఈఓ మునిరాజ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చౌడేపల్లి పర్సన్ ఇన్చార్జ్ షేక్ మరియు మరియు ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగస్తుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బ్యాంక్ రెడ్డప్ప సహకార జెండా ఆవిష్కరించారు. రెడ్డప్ప మాట్లాడుతూ సహకార వ్యవస్థ గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ వరకు రైతులకు ఎంతో సహాయం చేస్తున్నది. ముఖ్యంగా సహకార సంఘాలు జిల్లా కేంద్ర సహకారం బ్యాంకులు రైతులకు తక్కువ వడ్డీ రుణాలు ఇస్తున్నారు. ఇతర బ్యాంకుల కంటే డిపాజిట్లపై అధిక వడ్డీ ఇస్తున్నారు బ్యాంకులు సాగర్ బ్యాంకులు చాలా అభివృద్ధి బాటలు నడుస్తున్నాయి. సిబ్బంది కష్టపడి రైతులకు సేవ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది సూపర్వైజర్ ఆది మోహన్ రెడ్డి విజయ్ కుమార్ గీత ప్రసాద్ మునిరాజా పాల్గొన్నారు.

## గ్రోమోర్ సెంటర్లో విజిలెన్స్ తనిఖీలు



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: మండలంలోని పచ్చికాపలంలో శనివారం గ్రోమోర్ సెంటర్ నందు ఆత్మ డిప్యూటీ శివన్నారాయణ, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. దుకాణంలో గ్రోనైడ్ ఎరువును 32 కేజీలు అనుమతి లేకుండా నిల్వ ఉంచినట్లు గుర్తించామని, దీని విలువ 2029 రూపాయలు అని, గ్రోనేడ్ ఎరువులకు సంబంధించిన స్టాప్ సేల్ నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనుమతులు లేకుండా ఎరువులు పురుగుల మందు, విత్తనాలు విక్రయ కేంద్రాల ద్వారా విక్రయించరాదని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

## హెల్మెట్ పై అవగాహన - ఎస్సై అరుణ్ కుమార్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహందారులకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం చేపట్టిన రేణిగుంట అర్బన్ ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి. ఎస్సై మాట్లాడుతూ తిరుపతి అర్బన్ ఎస్పీ, ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి సిఐ ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతంలోని ప్రధాని కూడలిలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. వీటితోపాటు పాఠశాల కళాశాల ఆవరణంలో మత్తు పదార్థాల, టుబాకో అటువంటి మత్తు పదార్థాలపై వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు.



# ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా వైద్య సేవలు




శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:ప్రపంచ జునోసిస్ డే పురస్కరించుకొని శ్రీకాళహస్తి పశు సమర్ధన శాఖ ప్రభుత్వ పశు వైద్యశాలలో పశువర్ధకశాఖ తిరుపతి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఉమామహేశ్వర ఆధ్వర్యంలో లూయిస్ పాశ్చర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, కుక్కలకు వ్యాధులు సోకకుండా ఉచిత టీకాలను వేశారు ఉదయం 9 గంటల నుంచి మూడు నెలలు వయస్సు దాటిన కుక్కలకు ఉచితంగా ర్యాబిస్ టీకాలు వేస్తున్నామని జంతువుల యజమానులు విధిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ తిరుపతిజిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ రేబిస్ వ్యాధి రాకుండా టీకాలను జూలై 6న కనుగొన్నారు ఆ రోజును ప్రపంచ జోనోసిస్ డేగా జరుపుకుంటారు. పశువులు, జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులను జునోటిక్ వ్యాధులంటారు. ఈ వ్యాధుల వల్ల మరణాలు కూడా సంభవిస్తాయి. 200 రకాల జునోటిక్ వ్యాధులు వస్తాయి. వ్యాధులు సోకిన జంతువులు, కోళ్ల మాంసం తినడం వల్ల తోళ్ల పరిశ్రమలో పనిచేసే వారికి పొలం పనులు చేసుకొనే వారికి, పెంపుడు కుక్కలతో సన్నిహితంగా ఉండేవారికి జోనటిక్ వ్యాధులైన అంత్రాక్స్, క్షయ, రేబిస్, బర్డ్‌ఫ్లూ, మెదడువాపు, సార్స్, టాక్సో ప్లాస్మోడియా, లిస్మోనియా సిస్, టైఫస్, క్యూ ఫీవర్, స్కెబీస్ సంక్రమించే అవకాశం ఉంది. కుక్క కాటు వల్ల వచ్చే ర్యాబిస్ అత్యంత ప్రమాదకరం. మనిషి గాయాలను పిచ్చికుక్క నాకడం, కరవడం వల్ల ర్యాబిస్ వస్తుంది. కుక్క కరచిన వారం నుంచి పది రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. గాయాన్ని సబ్బుతో శుభ్రం చేసి డాక్టర్‌ను సంప్రదించి చికిత్స చేయించుకోవాలి. బర్డ్‌ఫ్లూ కోళ్లు, ఇతర పక్షులకు వస్తుంది. పందులు, దోమలు వల్ల మనుషుల్లో మెదడువాపు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. అంత్రాక్స్ వ్యాధి జంతువులకు మనుషులకు సంక్రమిస్తుంది. పశువులు పొట్ట ఉబ్బి అకస్మాత్తుగా చనిపోతాయి. మనుషుల్లోను జ్వరం, నిమోనియా వస్తుంది, కాబట్టి జంతువులకు వేయాల్సినటువంటి టీకాలు సరైన సమయంలో వేసి జంతువులు రక్షించవలసిందిగా ఆమె జంతువుల యజమానులను కోరారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ శ్రీకాంత్ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శరత్ ,తోట్టంబేడు వైద్యశాల డాక్టర్ రవి వర్మ, తొండమనాడు పాఠశాల డాక్టర్ డాక్టర్ అరుల్ వాంపల్లి వైద్యశాల డాక్టర్ ఉష పూడి వైద్యశాల డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ చంద్రబాబుపై ఏకవచనంతో సంబోధించడం సరికాదు

### – తెలుగుదేశం నేత రెడ్డి వారి గురువారెడ్డి



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం రెడ్డి వారి గురువారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనలో చంద్రబాబు నాయుడుని ఏక వచనంతో సంబోధించడాన్ని తప్పుబడుతూ వారు ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ మాసం ఒకటవ తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 65 లక్షల పెన్షన్ లను సచివాలయం సిబ్బంది ద్వారా ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో ఇంటింటికి వెళ్లి అందించడం మరి తెలుగుదేశం పార్టీ ఘనత అంటూ అదే విధంగా సమావేశంలో వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడు సంక్షేమం కోసం ఒకే రోజు ప్రజల కోసం నాలుగు వేల 400 కోట్లను ఖర్చు చేయడం వారికి ప్రజా సంక్షేమంపై ఉన్న శ్రద్ధ అనే విషయం అందరూ అర్థం చేసుకోవాలని సమావేశంలో చర్చించుకోవడం జరిగింది. గ్రామాల్లో ఏవిధంగా భవిష్యత్తు ప్రణాలికతో అభివృద్ధి సంక్షేమం చేయాలనే విషయంపై నాయకులు చర్చించుకోవడం జరిగింది, గతంలో పార్టీ కష్ట కాలంలో కష్టపడినటువంటి నాయకులు అందరకు పూర్తి న్యాయం జరుగుతుందని వ్యక్తం చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి. క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డివారి గురవారెడ్డి. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి. పార్లమెంటు బిసి ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం. పార్లమెంటు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కేకే రమణ. మండల యూత్ అధ్యక్షులు గుణ యాదవ్. మండల పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి. నిరంజన్. బాలాజీ. గోల్డ్ మ్యాన్ నాయుడు. అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న అస్సాం యువకులు

### – తన స్నేహితుని కోసం అస్సాం నుండి గుడిపాలకు రాక

గుడిపాల, మేజర్ న్యూస్: ఈనెల3 తేదీ బొమ్మ నాయిని చెరువులో పడి మృతి చెందిన అస్సాంకు చెందిన అనిల్ ముండే మరణించిన విషయం తమ రాష్ట్రానికైనా స్నేహితులకు తెలిసి గుడిపాలకు రావడం జరిగింది. తన తల్లిదండ్రులకు సమాచారం అందించిన పోలీసులు అనిల్ తల్లిదండ్రులు తమకు తన కన్న కొడుకు మృతదేహాన్ని తమ రాష్ట్రానికి తెప్పించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక తన కన్న కొడుకు మృతదేహాన్ని వద్దు అని సమాధానమివ్వడంతో, అనిల్ ముండే ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. స్నేహితులు తమ స్నేహితుని కడసారి చూపు కోసం అస్సాము నుండి గుడిపాలకు రావడం జరిగింది .తమ స్నేహితుని మృతదేహాన్ని ఎలా తీసుకువెళ్లాలి అనే ఆలోచనలతో, స్థానికులైన మండలంలో కమ్మ తిమ్మాపల్లికి చెందిన ప్రేమ కుమార్ ,దిలీప్ కుమార్ ఇద్దరు అన్నదమ్ములు అస్సాం యువకులకు ఆశ్రయం కల్పించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి తన స్నేహితుడి అనిల్ ముండే మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి తన సొంత రాష్ట్రమైన అస్సాముకు మృతదేహాన్ని తరలించడంలో సహాయపడ్డారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని వెదురుకుప్పం వైయస్సార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద అన్నారు. శనివారం కళాశాల ఆవరణంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారిని డాక్టర్ మంగళ గౌరీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల ఆవరణాన్ని పచ్చదనంగా మార్చడమే లక్ష్యంగా విద్యార్థులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

## – శ్రీకాళహస్తి భారత స్కౌట్స్ అండ్ గైడ్స్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సరస్వతి బాయ్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ, విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, పరిసరాలను శుభ్రపరిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బృందాదేవి మాట్లాడుతూ పరిసరాలను శుభ్రపరచుకోవడం బాధ్యతగా తీసుకోవాలని, స్వచ్ఛ వాతావరణం పెంపొందించుకోవాలన్నారు. స్కౌట్ మాస్టర్లు షేక్ అజారుద్దీన్, ధనుష్, పాల్గొన్నారు.



# కె.ఇ.సిలో తల్లి పేరు మీద మొక్కలు నాటించే కార్యక్రమం

**కుప్పం,మేజర్ న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినం సదర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఏక్ పేడ్ మా కే నామ్' ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించారు. దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బి.సి నాగరాజు కళాశాలలో విద్యార్థులచే విస్తృతంగా మొక్కలు నాటించారు.కళాశాలలోని ప్రతి విద్యార్థి తమ తల్లి పేరు మీద ఒక మొక్క నాటి సంరక్షించాలన్నారు. మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, ఇది భావితరాలకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ డా.సునీల్ రాజ్, సిఇఓ ఎన్.సాగర్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ భాస్కరన్, అన్ని విభాగాల అధిపతులు, సెక్షన్ అఫిసర్స్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్స్ జె.మాధవన్, ఎం.గంగాధరం, పిఆర్ఓ ప్రవీణ్‌కుమార్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# రుయా ఆస్పత్రికి వీల్ చైర్స్ వితరణ

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: రుయా ఆసుపత్రికి శ్రీసిటీ వెర్మిరిన్ కంపినీ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ రియాజ్ ఖాద్రి రెండు వీల్ చైర్లు వితరణ చేశారు. రుయా ఆస్పత్రి మాజీ వర్కింగ్ చైర్మెన్ చినబాబు కోరిక మేరకు శనివారం ఆ సంస్థ మేనేజర్ తానికొండ విక్కీచౌదరి దాతృత్వంతో 25వేలు విలువ గల రెండు వీల్‌చైర్లను రుయా సూపరెంట్ డాక్టర్ రవిప్రభుకు అందజేశా రు. డాక్టర్ రవిప్రభు మాట్లాడుతూ దాతలు ఇలాగా పేద ప్రజలకు అవసరమైన వీల్ చైర్లు, బెడ్లు వితరణ చేసినట్లయితే ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు మెరుగైన వైద్యం అందించి, రోగి సంతోషకరంగా ఇంటికి వెళ్లడానికి వారికి తోడ్పాటును అందించిన వాళ్లమవు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దినేష్, తానికొండ గోపి, నితిన్,అరున్, డాక్టర్ హరి కృష్ణ, ఏడి రమేష్, ఇన్చార్జి నర్సింగ్ పర్యవేక్షకురాలు లలిత కుమారి, భువనేశ్వరి, ప్రభాకర్, కొండలరావు,బాలసురేష్, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ.వీర కిరణ్ పాల్గొన్నారు.



# బోయకొండ దేవస్థానం ఈఓగా ఏకాంబరం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం కార్యనిర్వాహణ అధికారిగా జే.ఏకాంబరంను నియమిస్తూ దేవాదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ ఉత్తర్వులు ఇచ్చారు.ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్నటువంటి ఈ.వో గుంటూరు జోన్ జే.వి.వోగా బదిలీ అయ్యారు.నూతన ఈ.వోకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆరోగ్యంగా ఉండాలి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం రోసా మిస్టికా ఇండో జర్మన్ స్కూల్ నందు శనివారం నాడు పిఈఎస్ ఆసుపత్రి వారి పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల వ్యవస్థాపకురాలు రూబీ తెలిపారు. ఆమె మాట్లాడుతూ స్థానిక పి.ఈ.ఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో తమ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య సేవలను అందించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సిస్టర్ జేస్ మేరీ కి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ పాఠశాలలో ఎంతో మంది పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, మారుమూల ప్రాంతాల నుండి కూడా ఇక్కడికి వచ్చి చదువుకుంటున్నారని అటువంటి వారికి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలను తమ పాఠశాల ఆధ్వర్యంలో అందించడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిఈఎస్ ఆసుపత్రి సిబ్బంది, పిఆర్ఓ వెంకటేష్, వీఆర్ఏలు అంజి, మనీ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన్మదినం ఘనంగా నివాళి

## – శ్రీకాళహస్తి బిజెపి నేతలు

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: బిజెపి జాతీయ నాయకులు శ్రీశ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి శ్రీకాళహస్తిలో ఘనంగా జయంతి వేడుకలు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ సూచనలతో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీకాళహస్తి పాత మద్రాసు బస్టాండు కూడళ్లలో పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు నేతృత్వంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలవర్షం లాగా పూలు చల్లుతూ స్వీట్లు పంచుకొంటూ ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కలకత్తాలో 1901 జులై 6న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన ముఖర్జీ గొప్ప విద్యావేత్తగా మహోన్నత వ్యక్తిత్వం కల్గిన దేశభక్తుడుగా జాతీయవాదిగా దేశంలో తొలిసారిగా హిందూవాద పార్టీని స్థాపించిన నేతగా, దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ. భారతదేశంలో ఒకే పౌరసత్వం ఉండాలని, కాశ్మీర్లో అవరోధంగా ఉన్న ఆర్టికల్ 370 రద్దు చేయాలని ముఖర్జీ తీవ్రంగా పోరాటం చేసే సందర్భంగా ఢిల్లీ నుంచి ప్యాసింజర్ రైలులో ప్రభుత్వ అనుమతి లేకుండా జమ్మూకాశ్మీర్ లో ప్రవేశించడాన్ని వ్యతిరేకిస్తూ ఆయన్ను అరెస్టు చేశారు. అరెస్టు అయిన 40 రోజుల తర్వాత రాత్రికి రాత్రి శ్రీనగర్ లో నిర్మానుష్యమైన చిన్న గదిలో నిర్బంధించారు. ఈ క్రమంలో 1953 జూన్ 23 తేదీ తెల్లవారు జామున మరణించినట్లు కాశ్మీర్ ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 2019 ఆగస్టులో 370 ఆర్టికల్ రద్దు చేశారు. ఒక దేశంలో ఒకే రాజ్యాంగం కింద భారత దేశాన్ని చూడాలనే డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కలను ప్రధాని నరేంద్రమోదీ నెరవేర్చారు. భారతదేశాన్ని ఒకే దేశంగా ఒక రాజ్యాంగగా ఉండాలన్న ముఖర్జీ ప్రాణ త్యాగం వృధా కాలేదని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి అన్నారు. అందులకు నవసమాజ నిర్మాణం కోసం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాల సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్, జిల్లా సెక్రెటరీ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, వేదం కృష్ణయ్య, ఎస్వీ రమణ, శ్రీమతి చాగనం శైలజ, శ్రీమతి ఉమ సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, ప్రధాన కార్యదర్శులు మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, కేతినేని బాలాజీ నాయుడు, కందాటి మునిరాజ, ఉపాధ్యక్షులు లింగాబత్తిన గోపాల్, పట్టణ ఓబీసీమోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, జీవి అమర్నాథ్, గాధిపాకుల యతీష్, సజ్జల హరీష్, తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు, దక్కిలి శివ, లోకేష్ రెడ్డి, పుచ్చకాయల రమేష్ యాదవ్, ఇమ్మిడిశెట్టి మోహన్, చొక్కాని రవిచంద్ర, పసుపులేటి నాగశేషు, సురా బిందు కుమార్, నంద్ర విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళులు

కార్వేటినగరం, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాజశేఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు శ్రీ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలవర్షం లాగా పూలు చల్లుతూ, స్వీట్లు పంచుకొంటూ, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కలకత్తాలో 1901 జులై 6న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన ముఖర్జీ గొప్పవిద్యావేత్తగా, మహోన్నత వ్యక్తిత్వం కల్గిన దేశభక్తుడుగా, జాతీయవాదిగా, దేశంలో తొలిసారిగా హిందూవాద పార్టీని స్థాపించిన నేతగా, దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ. భారతదేశంలో ఒకే పౌరసత్వం ఉండాలని, కాశ్మీర్లో అవరోధంగా ఉన్న ఆర్టికల్ 370 రద్దు చేయాలని ముఖర్జీ తీవ్రంగా పోరాటం చేసే సందర్భంగా ఢిల్లీ నుంచి ప్యాసింజర్ రైలులో ప్రభుత్వ అనుమతి లేకుండా జమ్మూకాశ్మీర్ లో ప్రవేశించడాన్ని వ్యతిరేకిస్తూ ఆయన్ను అరెస్టు చేశారు. అరెస్టు అయిన 40 రోజుల తర్వాత రాత్రికిరాత్రి శ్రీనగర్ లో నిర్మానుష్యమైన చిన్న గదిలో నిర్బంధించారు. ఈ క్రమంలో 1953 జూన్ 23 తేదీ తెల్లవారుజామున మరణించినట్లు కాశ్మీర్ ప్రభుత్వం ప్రకటించింది.

ఇప్పటికీ ఆయన మరణం మిస్టరీగానే మిగిలింది. ఇప్పుడు మన ప్రియతమా ప్రధానమంత్రినరేంద్రమోదీ 2019 ఆగస్టులో 370 ఆర్టికల్ రద్దు చేశారు. ఒక దేశంలో ఒకే రాజ్యాంగం కింద భారతదేశాన్ని చూడాలనే డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కలను ప్రధాని నరేంద్రమోదీ నెరవేర్చారు అన్నారు,ఈ కార్యక్రమంలో నాయకులు నడింపల్లి యువరాజు, రోహిత్, మధు పాల్గొన్నారు

# కుప్పం పెట్స్ వేట్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రపంచ జోనోసిస్ రోజు సందర్భంగా శనివారం నాడు కుప్పం పెట్ వెట్ మరియు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డా. ఎ. మహేష్ మాట్లాడుతూ జూనోటిక్ వ్యాధుల ప్రమాదంపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 6 న ప్రపంచ జూనోసెస్ డే (వరల్డ్ జోనోసిస్ డే) నిర్వహించబడుతుందని , ప్రపంచ జోనోసిస్ దినం సందర్భంగా కుప్పంలోని పెట్స్ అనగా ఇంట్లో పెంపుడు జంతువులు అయినటువంటి కుక్కలు, పిల్లులు వాటికి ఉచితంగా టీకాలు, యాంటీ రాబిస్ టీకాలు ఉచితంగా అందించడం జరిగిందని అదేవిధంగా వాటికి పెడిగ్రీ ఉచితంగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కుప్పం పెట్ వెట్ ఆసుపత్రి వైద్యులు డా. వెంకటేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా డా. వెంకటేష్ మాట్లాడుతూ మనం నిత్యం ఇంట్లో మన కుటుంబ సభ్యులలో ఒకరిగా జంతువులను కూడా పెంచుకోవడం జరుగుతుందని వాటిని మనం ఎంతో సురక్షితంగా కాపాడుకుంటూ ఉంటుంటామని అటువంటి వాటికి ఎటువంటి రోగాలు దరిచేరకుండా ఉండేందుకు అనేక వైద్యాలు అందిస్తుంటూ ఉంటుంటామని తెలిపారు. దాదాపు 100కు పైగా పెట్సుకు ఉచిత టీకాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డా. శ్రావణ్,డా.చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ సభ్యులు పి.జి.సెల్వం, చరణ్, సెంథిల్, లెనిన్, లియో క్లబ్ కుప్పం డిగ్రీ కాలేజీ విద్యార్థులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కొత్త ఇసుక విధానాన్ని ఈనెల 8న సోమవారం నుండి ప్రారంభించాలని, తద్వారా ప్రజలకు అత్యంత పారదర్శకంగా, నామ మాత్రపు ధర నిర్ణయించి అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించగా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించి వినియోగదారులకు ఇసుకను జిల్లా కమిటీ నిర్దేశిత ధరలకు పారదర్శకంగా అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల విజయవంతంగా అత్యధిక శాతం పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని కలెక్టర్లును అభినందించారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఏర్పాటుతో ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచి జిల్లా కమిటీ నిర్దేశిత నామ మాత్రపు ధరలకు సరఫరా చేసేలా ఉండాలని సూచించారు. జిల్లా యంత్రాంగం గుర్తించిన ఇసుక స్టాక్ పాయింట్లలో రాబోయే మూడు నెలలకు అవసరమయ్యే ఇసుక స్టాక్ డంప్ చేసి ప్రజలకు అందుబాటులో ఉంచి సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యావరణం, సుప్రీం కోర్టు జడ్జిమెంట్, ఎన్జీటి ఉత్తర్వుల మేరకు మాత్రమే చర్యలు ఉండాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఏర్పాటుతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుక ధర నిర్ధారించడం జరిగిందనీ తెలిపారు. కన్వీనర్ జిల్లా గనుల శాఖ అధికారి ఇందుకు సంబంధించి పలు అంశాలు వివరించారు. కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలో నాలుగు స్టాక్ పాయింట్లు ఉన్నాయని అందులో శ్రీకాళహస్తి డివిజన్ నందు సుబ్బరాయుడు కండ్రిగ నందు రెండు స్టాక్ పాయింట్ల వద్ద ఒక మెట్రిక్ టన్నుకు రూ. 200గా నిర్ధారించడం జరిగిందన్నారు. పిచ్చాటూరు మండలం నందు ఏకే బీడు నందు రూ.200 మెట్రిక్ టన్నుగా, సూళ్లూరుపేట డివిజన్ దొరవారి సత్రం మండలము మామిల్లపాడు వద్ద మెట్రిక్‌టన్ను ధర రూ.465, గూడూరు డివిజన్ వెంకటగిరి మండలము మొదలగుంట స్టాక్ పాయింట్ వద్ద ధర రూ.590 మెట్రిక్ టన్నుకు, ఒక మనిషికి ఒక రోజుకి ఆధార్ కార్డు మేరకు 20మెట్రిక్‌టన్నులు మాత్రమే ఇవ్వబడుతుందని, ఉదయం 6నుండి సాయంత్రం 6గం.ల వరకు మాత్రమే ఇసుక ఇవ్వాల్సి ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లో యంత్రాలు వాడరాదని తెలిపారు. రాత్రి పోలీస్, రెవెన్యూ అధికారులు స్టాక్ పాయింట్ల వద్ద విధులు నిర్వర్తించాలని, ఎంట్రీ, ఎక్జిట్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు ఉండాలని తెలిపారు.

పంచాయితీ పరిధిలో స్ట్రీమ్స్ నందు ఇసుక తీత, లోడింగ్ వంటి వాటిలో ఎటు వంటి యంత్రాలు వాడకుండా గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం ఇసుకను వినియోగించు కోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, అదనపు ఎస్పీ వెంకట్రావు, సెబ్ అదనపు ఎస్పీ రాజేంద్ర, జిల్లా గనుల శాఖ అధికారి ప్రకాష్ కుమార్, ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అశోక్ కుమార్, ఇంఛార్జి డిపిఓ సుశీలదేవి, డిప్యూటీ సిఈఓ ఆదిశేష రెడ్డి, ఎస్ఈ ఇరిగేషన్ విజయ్ కుమార్, జిల్లా రవాణా అధికారి ఆదినారాయణ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ విజయకుమార్ పాల్గొన్నారు.



# నగరాభివృద్ధికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరాభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని, కార్పొరేషన్ అధికారులు, సిబ్బందికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం అన్ని విభాగాల అధిపతులు, అధికారులతో కమిషనర్ అదితి సింగ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరయ్యారు. మొట్టమొదటి సారి నగరపాలక సంస్థకు విచ్చేసిన ఎమ్మెల్యేకు అధికారులు ఘన స్వాగతం పలికారు. అధికారుల పరిచి అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి నగర అభివృద్ధికి అందరం కలిసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చేద్దామన్నారు. నగరంలో ముఖ్యంగా శానిటేషన్, మంచినీరు, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించాలన్నారు. చాలా వరకు కాలువల్లో వ్యర్థాలు, ప్లాస్టిక్ బాటిల్స్, థర్మాకోల్ వ్యర్థాలతో నిండిపోయి మురికినీరు సాఫీగా వెల్లడం లేదనే విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి కాలువలు శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లను ఇకపై నిర్మించేటప్పుడు అవి ప్రజలకి ఉపయోగపడేలా వుండాయా అని అన్ని విధాలా పరిశీలించాలని, నిర్మించదలిస్తే వాటి మన్నికపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతుబజార్, మార్కెట్లు, ఫిష్ మార్కెట్లను ఆధునికరిస్తే భాగుంటాయని, వీటిల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిష్ మార్కెట్ వద్ద వ్యర్థాల వాసనతో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులపై ప్యాచ్ వర్కులను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ఫుడ్ కోర్టులను నిర్ణీత స్థలాల్లో ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలన్నారు. స్లమ్ ఏరియాల్లోని ప్రజల ఇబ్బందులను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అందరి సహకారంతో కలిసికట్టుగా నగర అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

# సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వెనుకబడిన తరగతుల సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పోరేషన్ కమిషనర్ అదితిసింగ్, అధికారులలో కలసి టెంకాయాలు కొట్టి, హారతి ఇచ్చి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ఉప కమిషనర్ అమరయ్య, ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, డిఈలు, సూపర్డెంటులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శానిటేషన్ సక్రమంగా నిర్వహించాలి : కమిషనర్



**తిరుపతి నగరం, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో శానిటేషన్ సక్రమంగా నిర్వహించాలని, కాలువలు నిరంతరం శుభ్రపర్చడం, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించడం చేస్తూ వుండాలని మునిసిపల్ కార్పొరేషన్ పారిశుధ్య, ఇంజనీరింగ్ సిబ్బందికి సూచనలు జారీ చేసారు తిరుపతి మునిసిపల్‌కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్. తిరుపతి నగరంలోని స్కావేంజర్స్ కాలనీ, కొత్తూరు, శివజ్యోతి నగర్, అయ్యప్ప కాలనీ ప్రాంతాల్లో శనివారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. ముఖ్యంగా డయేరియా, మలేరియా, డెంగీ ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాలువలు, రహదారులు, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ వుండ కుండా చూడాలని, క్లోరినేషన్ ప్రకియను నిత్యం నిర్వహించాలని, దోమలు వ్యాపించకుండా మందులు స్ప్రే చేయించాలని, బ్లీచింగ్ చల్లించే ప్రకియ నిరంతం చేపట్టాలని హెల్త్, శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులకు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు విజయ కుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, శానిటరి సూపర్ వైజర్లు చెంచెయ్య, సుమతి పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు స్పెషల్ పార్టీతో చర్యలు

**మాదక ద్రవ్యాలు రహిత జిల్లా సాధన లక్ష్యం**
**జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు వెల్లడి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాలు, నిర్మూలనకు మాదకద్రవ్యాలు రహిత జిల్లా సాధన లక్ష్యంగా స్పెషల్ పార్టీ పోలీసులతో పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ విధులను పెంచి, నేర నియంత్రణ చేస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావు లేకుండా ఉక్కు పాదం మోపుతూ శాంతి భద్రతల పరిరక్షణ చేయాలని జిల్లా ఎస్పీ జిల్లా పోలీసులకు ఇదివరకే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా రాత్రి పగలు గస్తీ కాస్తూ తనిఖీలు చేసి, చట్ట వ్యతిరేక శక్తులపై గట్టి నిఘా ఉంచుతూ విద్యాసంస్థల సమీపంలో ఉన్న దుకాణాలపై జిల్లా పోలీసులు రైడ్ చేసి, విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. జిల్లాలో నేర నియంత్రణ పకడ్బందీగా అమలు చేసి, ప్రజా జీవనానికి మరింత ప్రశాంత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ అహర్నిశలు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు స్పెషల్ పార్టీ పోలీసులతో నగర పరిధిలో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాలు నిఘా పెట్టి విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మాదకద్రవ్య రహిత జిల్లా లక్ష్యసాధన కోసం జిల్లావ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల సమీపంలో నెలకొని ఉన్న చిన్నచిన్న దుకాణాలపై పోలీసులు రైడ్ చేసి, ఆకస్మికంగా తనిఖీలు చేశారు. షాపు వాళ్ళందరినీ పిలిచి కౌన్సిలింగ్ చేసే విధంగా చర్యలు చేవడుతున్నట్టు తెలిపారు. చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారి పైన అయిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కావున దయచేసి ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ చట్టానికి లోబడి ఉండాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ఘనంగా హరి ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్‌బి సంస్థల అధినేత హరి ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆయన అభిమానులు కేక్ ను కట్ చేసి టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎస్ఆర్బీ సంస్థల ఉద్యోగులు రుయా ఆసుపత్రి వద్ద నిరుపేదలకు, రోగులకు వారి సహాయకులకు రెండు వేల మందికి పైగా అన్నదానం నిర్వహించారు. అలాగే స్వచ్ఛంద సేవా సంస్థల లోని నిరుపేదలకు చిన్నారులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ బి సంస్థల మేనేజర్ అరుణ్, హరి ప్రసాద్ రెడ్డి స్నేహితులు, ఉద్యోగులు జనార్ధన్, మనీ, వినోద్, ప్రతాప్, హేమంత్, ఓం ప్రకాష్, గణేష్, క్రాంతి కుమార్, రెడ్డి శేఖర్, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో శ్రీ శక్తి పీఠంలో వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలం లోని రాయల చెరువు కట్ట సమీపంలో వెలసి ఉన్న శ్రీశక్తి పీఠంలో వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి శ్రీశక్తి పీఠ వ్యవస్థాపకులు జగద్గురువులు సిద్దేశ్వరానంద భారతి మహాస్వాములు దివ్య ఆశీస్సులతో శ్రీవారి ప్రత్యక్ష సమక్షంలో శ్రీ శక్తి పీఠాధీశ్వరి. మంత్రి మహేశ్వరి శ్రీ రమ్యానంద భారతి స్వామి వారి ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ సుగంధ భరిత పరిమళ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు, నవరాత్రులలో భాగంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ కళాకారులచే కీర్తనలు సంగీత కార్యక్రమాలు శ్రీ శక్తి పీఠంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశక్తి పీఠం కార్యనిర్వాహకులు వ్యవస్థాపకులు భక్తులు పాల్గొన్నారు.



## నిజ నిర్ధారణ కమిటీ వేయండి : రజనీకాంత్ నాయుడు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కొర్లగుంట ప్రధాన రహదారిలో ఉన్న స్థల వివాదం సద్దుమనగాలంటే జిల్లా ఉన్నతాధికారులతో నిజనిర్ధారణ కమిటీ వేసి స్థలాన్ని సర్వే చేయించాలని టిడిపి నాయకులు కంకణాల రజనీకాంత్ నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాన్యుడిగా గోపికృష్ణారెడ్డి అనే వ్యక్తి వారి స్థలం కోసం బండి వెంకట సుబ్బమ్మ, జయరామిరెడ్డితో పోరాటలేక తన సహాయాన్ని అర్జించారన్నారు. ఒక నాయకుడిగా గోపికృష్ణారెడ్డి అడిగిన సహాయానికి గాను పోలీసు వారితో, రెవిన్యూ అధికారులతో మాట్లాడి అతనికి సహాయం చేయాలని విజ్ఞప్తి మాత్రమే తాను చేశానని, అయితే తనను సామాజిక మాధ్యమాల వేదికగా కబ్జాదారుడుగా చిత్రీకరిస్తున్నారని అది ఎంత మాత్రం నిజం కాదన్నారు. ప్రభుత్వం నుండి బండి వెంకటసుబ్బమ్మ పొందిన 2.1/4 సెంటు భూమి, మండల తాహశీల్దార్ కార్యాలయం నుండి 66 అంకనాలకు ఎంజాయ్మెంట్ సర్టిఫికెట్, ఇప్పుడు తమదంటూ వాదిస్తున్న 90 అంకణాలు స్థలం ఏది నిజమో అర్థం కావడం లేదన్నారు. గోపికృష్ణ రెడ్డికి చెందిన భూమి సర్వే చేయిస్తే గాని ఎక్కడ ఉందో ఎంత ఉందో తెలియరాదన్నారు. ఈ సమావేశంలో గోపికృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో వైజాగ్ ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, మాజీ ఈఓ కృష్ణయ్య, కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వర రావు, విరుపక్ష విద్యారణ్య స్వామిజిలు వేర్వురుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సచివాలయం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు తిరుపతి జిల్లా నూతన కలెక్టర్ వెంకటేశ్వరని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు కలెక్టర్ పలు సమస్యల మీద వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల మీద ప్రతినెల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సచివాలయం ఉద్యోగులకు వర్తించవలసిన అన్ని రకాల లీవులను అమలు అయ్యేటట్లు చూడాలని కలెక్టర్ వారిని కోరారు. కలెక్టర్ జూలై నెల సచివాలయం ఉద్యోగుల ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం చాలా అద్భుతంగా చేశారని వారు ఉద్యోగులను కొనియాడారు.

## ల్యాండ్ మాఫియా మాటలు నమ్మి మోసపోవద్దు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ం**

హథీరాంజీ మఠం భూములను ల్యాండ్ మాళఫియా అక్రమ పద్ధతిలో విక్రయాలకు పాల్పడుతోందని, వీరి మాటలు నమ్మి మోసపోవద్దని స్వామి హథీరాంజీ మఠం ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు తెలిపారు. అవిలాల గ్రామ సర్వే నెంబర్ లోనున్న మఠం భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను శనివారం జేసీబీ సాయంతో మఠం సిబ్బంది తొలగించారు. ఫిట్ పర్సన్ నాయుడు తెలిపారు. అవిలాల గ్రామ సర్వే నెంబర్ లోనున్న మఠం భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను శనివారం జేసీబీ సాయంతో మఠం సిబ్బంది తొలగించారు. ఫిట్ పర్సన్ మాట్లాడుతూ అవిలాల సర్వే నెంబర్లు 13, 15, 17/2, 17/3, 17/5లలో 174.75 ఎకరాల హథీరాంజీ మఠం భూమి ఉందని తెలిపారు. ఈభూమిని రిజిస్టర్ డాక్యుమెంట్లు నెంబర్లు 985/1884, 985/1884 ద్వారా బుగ్గమఠం నుంచి కొనుగోలు చేయడంజరిగిందన్నారు. అయితే ఈమధ్య కాలంలో కొచ్చి శేషగిరి అనే వ్యక్తి సదురు భూమిలో కొంత భాగం వారసత్వంగా సక్రమించిందని నమ్మపలికి కొంత మంది ల్యాండ్ మాఫియా సహాయంతో మఠం భూమిని అక్రమ లేఔట్ల ద్వారా రిజిస్ట్రేషన్ లేకుండా స్టాంపు పేపర్లపైన విక్రయిస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ సమాచారం తెలియడంతో మఠం సిబ్బంది శనివారం సదురు భూమిని సందర్శించి అక్రమంగా జరుగుతున్న నిర్మాణాలను జేసీబీ సహాయంతో కొట్టివేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణదారులు మఠం సిబ్బందిని బెదిరించగడమే కాక జేసీబీ డ్రైవర్పై చేయి చేసుకున్నారని తెలిపారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సంఘటనా స్థలానికి చేసుకొని ఆక్రమణదారులను తరిమి వేశారని తెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సేవ నిమిత్తం స్వామి హథీరాంజీ మఠం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మఠం భూములను ఇలా ల్యాండ్ మాఫియా అక్రమ పద్దతిలో అమ్మడాన్ని నిరోధించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. త్వరలో మఠం భూములను విక్రయిస్తూ కొచ్చి శేషగిరి, ఇతర అక్రమదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ఎంపీ రఘునందన్ రావు



**తిరుమల, మేజర్‌న్యూస్:** రెండు తెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం భాగ్యనగరంలో జరుగుతుంది. తీసుకున్న ఫలితాలు ఉభయ రాష్ట్రాల ప్రజలకు ఆనందాన్ని ఇచ్చే విధంగా ఉండాలి. ఇద్దరి ముఖ్యమంత్రుల మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఉద్యోగులను తిరిగి తెలంగాణకు వచ్చేలా ముఖ్యమంత్రిని కోరుతున్న. భాగ్యనగరంలో ఆంధ్రకు చెందాల్సిన వాటాలు న్యాయబద్ధంగా ఒక స్పష్టత ఇవ్వాలి. 10 సంవత్సరాల్లో ఉన్న అని సమస్యలు ఈ సమావేశంలో పరిష్కారం దిశగా సమావేశం జరపాలి. ఈ సమావేశంలో ఉభయ రాష్ట్రాల సమస్యలకు చమరగీతం పాడాలి.

## నెహ్రూపై మోదీ విమర్శలు విడూరం

### క్రికెట్ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలి

### మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతామోహన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నెహ్రూ అంబేడ్కర్ రాజకీయ భవిష్యత్తు నాశనం చేశాడని ప్రధాని మోదీ విమర్శలు చేయడం విడ్డూరమని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ తెలిపారు. శని వారం ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న లోకసభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ నెహ్రూపై చేసిన విమర్శలు ఆయన చరిత్ర రాహిత్యానికి నిదర్శనమ న్నారు. నెహ్రూ, అంబేడ్కర్ మధ్య మంచి సత్సంబంధాలు ఉండేవన్నారు. గాంధీ పిలుపుతో రాజ్యాంగ నిర్మాణం కోసం ఏర్పా టు చేసిన కమిటీకి అంబేడ్కర్ను చైర్మన్‌గా నియమించడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అద్భుతమైన బలమైనా రాజ్యాంగాన్ని అంబేడ్కర్ రూపొందించడం జరిగిందని తెలిపారు. అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని నెహ్రూ కూడా సమర్థించారన్నారు. అంబేడ్కర్ అందించిన రాజ్యాంగంతోనే నేడు దేశం పటిష్టంగా ఉందని ఇటీవల ఒక ఛీఫ్ జస్టిస్ కూడా చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. అయితే ప్రధాని మోదీ చరిత్ర గ్రహించకుండా నెహ్రూపై తప్పుడు ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. ఇకపోతే తిరుపతిలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో మాజీ సీఎం కిరణ్కు మారెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ స్టేడియంకు వేసిన పునాది రాళ్లు నేడుర అవిరాళ్లుగానేమిగిలిపోయాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు యార్లపల్లి గోపి, తేజోవతి, శాంతియాదవ్ పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో పలువురు ఉద్యోగులకు స్థాన చలనం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి దేవస్థానం ఇవోలుగా చెలామణి అయిన అధికారులు ఏమాత్రం చలనం లేకుండా కేవలం కార్యాలయానికి సంతకాలకు. ఇతర కార్యక్రమాలకు పరిమితమై ఆలయానికి అప్రతిష్ట తీసుకు వచ్చారు. ఈనెల 1వతేదీన ఈవోగా అదనపు బాధ్యతలు చేపట్టిన దేవదాయ శాఖ తిరుపతి ఆర్ జె సి మూర్తి రావడంతోనే ఆలయంలో మార్పులు ఒక్కొక్కటిగా జరుగుతున్నాయి. ప్రధానంగా 4 నంబరు గేటు నుంచి ఈవో కార్యాలయం వద్దకు వచ్చే వాహనాల సంఖ్యను భారీగా తగ్గించారు. ద్విచక్ర వాహనాలు రానివ్వకుండా కట్టడి చేశారు. అదేకాకుండా కార్లు కూడా పరిమిత సంఖ్యలో వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. కొందరు అధికారులు గేటు వద్ద విధులు నిర్వహించే సిబ్బందిపై వాహనాలు పంపాలని ఒత్తిడి తెస్తున్నారు. అతిథుల వాహనాలను కూడా జ్ఞాన ప్రసూనాంబ అతిథి గృహం వద్దకు వచ్చి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటే మరీ మంచిది. అంతర్గత బదిలీలు చేయాలని స్థానిక ఎమ్మెల్యే చెప్పినా ఈవో నాగేశ్వరరావుకు 25 రోజులు పాటు తీరికలేకుండా సంతకాలతో గడిపేసి ఉద్యోగ విరమణ చేసి వెళ్ళిపోయారు. బాధ్యతలు తీసుకున్న వెంటనే మూర్తి అంతర్గత బదిలీలపై దృష్టి పెట్టి శనివారం జాబితా విడుదల చేశారు. స్థానికంగా ఉన్నా లేకపోయినా పరిపాలనపై పట్టు సాధిస్తున్నారు. ఆలయంలో ఎక్కడ ఏం జరుగుతున్నదో... ఎవరు ఏ విధంగా వ్యవహరిస్తున్నారనే సమాచారం తెలుసుకొని ఆదేశాలిస్తున్నారు. సెల్ఫోన్ కౌంటర్లో కాంట్రాక్టర్, సిబ్బంది చేస్తున్న దోపిడీని స్వయంగా కనిపెట్టారు. వారి పని పట్టాల్సిన బాధ్యత కూడా ఉంది. అదనపు బాధ్యతలని ఊరుకోకుండా ఆలయంలో మార్పులు తీసుకొచ్చే విధంగా వ్యవహరిస్తున్న కొత్త ఇఓ ఇదే విధంగా వ్యవహరిస్తారని భక్తులు కోరుతున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో పలువురు ఉద్యోగులు దీర్ఘకాలికంగా తిష్ట వేసి తనార్జునిధ్యయంగా ఒకే ప్రాంతంలో సంవత్సరాల తరబడి ఎస్టవేసి శివయ్య ఆదాయానికి గండి కొడుతున్నారు దీనిని క్షుణ్ణంగా పర్యవేక్షణ చేసిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ఆయన తల్లి వదల బృందమ్మ. ఆయన సతీమణి బొజ్జల రిషితా రెడ్డి. ఇన్చార్జి ఈవో మూర్తి సుమారు వందమందిని వారి మాతృ సంస్థలకు బదిలీ చేసి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రక్షాళనకు దారి తీశారు.